ఆంధ్రపత్రిక.

శాస్త్రోక్తముగా తయారుకాబడి గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.
కేటలాగు సలహా ఉచితము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు. ఏలూరు.
స్థాపితము 1918

316534

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 WEDNESDAY 6th November 1946 No, 183 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

"ముందు నన్ను చంపి, తర్వాత ఏముస్లిం మీదికైనా పొండి"

"ఇప్పట్లో ఆహారధాన్యం ధర పెంచుటకు నేను సమ్మతింపను"

దేశఆహారస్థితిని సమీక్షిస్తూ అసెంబ్లీలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రకటన

నవంబరు, డిసెంబరు మాసాలు చాలా గడ్డురోజులని హెచ్చరిక



న్యూఢిల్లీ, నవంబరు 4: "వ్యవసాయదారుల వొత్తిడివల్ల కొన్ని రాష్ట్రప్రభుత్వములు ధాన్యముల ధరలను పెంచాలి అని సిఫార్సుచేసినవి. వ్యవసాయ శాఖాసభ్యునిగా నా విధి ఏమంటే పంటదారుకు, తన పంటకు వీలైనంత ఎక్కువధర రాబట్టి పెట్టడమే. ఇక ఆహారశాఖా సభ్యునిగా నా విధి ఏమంటే వాడుకదారులకు వీలైనంత చవుకధరకు ఆహారధాన్యములు సమకూర్చి పెట్టడం. ఈ రెంటినీ సమన్వయం చేసి నా విధ్యుక్తధర్మమును నిర్వర్తించుటకు ఇప్పటిధరల పెంపకమునకు నేను సమ్మతింపజాలను. కాని సర్ వి. టి. కృష్ణమాచారిగారి సిఫార్సులను పరిశీలించిన పిమ్మట ధరల మార్పు అవసరం అని అభిప్రాయపడితే, అప్పుడు ఆ ప్రకారము చేయుటకు నేను సందేహించను." అని కేంద్రప్రభుత్వ ఆహారశాఖాసభ్యుడు డాక్టరు రాజేంద్రప్రసాద్ గారు దేశ ఆహారస్థితిని సమీక్షచేయుచు ప్రకటించిరి.

అసెంబ్లీలో ఆహారసమస్యపై రెండు రోజులు చర్చజరుగుతుంది. ఈరోజు చర్చను రాజెన్ బాబు ప్రారంభించిరి. లాహన్, మసానీ, కృష్ణచంద్రశర్మ, సర్దార్ మంగల్ సింగ్ గార్లు పాల్గొన్నారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు ఆశువుగా దాదాపు 40 నిమిషాలు ప్రసంగించారు. 1946 ఫిబ్రవరినుంచీ మనదేశ ఆహారస్థితిలో అభివృద్ధి ఏమీకలదని ప్రకటిస్తూ క్రిందటి ఏడెనిమిది మాసాల్లోనూ ఈ పరిస్థితిని ఎదుర్కొనుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

దేశ ఆహారకొరతను తీర్చడానికి ప్రభుత్వం మూడుపనులు చేసింది. ఒకటి ఇతర దేశాలనుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొనడం, రెండు ధాన్యసేకరణ, మూడు ఉత్పత్తిని అధికంచేయడం.

దిగుమతుల విషయంలో 40 లక్షల టన్నులకుగాను ఘనూరు 17 లక్షల టన్నులుమాత్రం ఇతరదేశాలనుండి భారతదేశా

(2-వ పేజీ చూడుడు)

"భారతదేశం సర్వప్రపంచానికీ ఆశాజ్యోతిగా విలసిల్లేట్లుచేయాలి"

శ్రీమతి సరోజినీదేవి 'బక్రీద్' సందేశం

హైదరాబాదు, నవంబరు 5: శ్రీమతి సరోజినీదేవి బక్రీద్ దిన సందేశంలో ఈ విధంగా తెలియజేస్తున్నది:

"ప్రపంచంలోని ప్రతి ముస్లిం ఇంటా ఇవ్వాళ వివిధజాతులకు చెందిన స్త్రీ పురుషుల త్యాగనమనుడు, పరమ పవిత్రుడూ అయిన అబ్రహాంను సంస్మరించి పేడుకజేసుకొంటారు. ఏ మతానికి సంబంధించిన వార్షికోత్సవానికి అయినప్పటికీ, ప్రపంచ ప్రాధాన్యమున్నది. అది సర్వమానవకోటికీ ఒక సందేశాన్ని ఇవ్వగలిగినదై వుంటుంది. కాబట్టి, ఈ పర్వదిన సందర్భంలో హిందువులు, క్రిస్టియనులు, సిక్కులు, జొరాస్ట్రియనులు, జైనులు, యూదులు అందరూ ఏకమై "ఘోర విషాదాన్ని చెప్పశక్యంగాని బాధలను అనుభవిస్తున్న ఈ దౌర్భాగ్యభారతదేశానికి మోక్షం చేకూర్చే నూతన కటాక్ష వీక్షణ విచిత్రాన్ని కలిగించవయ్యా అని భగవంతుణ్ణి ప్రార్థిద్దాము. కక్షలు కాసక కిరాతక కృత్యాలకు, వాటికి ప్రతీకార చర్యలకు తలపడి స్వజనానికి భయోత్పాతాన్నీ, వినాశనాన్నీ తెచ్చిపెట్టినవారిని క్షమించవలసిందని అర్థిద్దాము. భారతదేశాన్ని ప్రస్తుతపు అరాజక పరిస్థితి నుంచి కాపాడి వెంటనే సౌజన్యాన్ని స్థాపించవలసిందని ప్రార్థియపడదాము. ఈ దేశంలోని వివిధ మతాలకు చెందినవారు తమతమ ఇళ్లలో శాంతిభద్రతలతో నివసించడానికి నిర్బంధంగా తమకుమ దేవాలయాలలో ప్రార్థనలు చేసుకోడానికీ, నిత్య కృత్యాలలో నిర్భీతిగా సంచరించడానికీ వీలుకలిగించవలసిందని కోరుదాము. మన లోన్నేహభావాన్ని సోదరభావాన్నీ నెలకొల్పుకోడానికి మనం మన జీవితాలను అంకితంచేసుకుందాము. తద్వారా ప్రపంచానికంతటికీ భారతదేశం ఆశాజ్యోతిగా, శాంతిరేఖగా విలసిల్లేటట్లు చేసుకుందాము."

"భారత స్వాతంత్ర్య కృషిని కూలదోయడానికి బ్రిటిష్ కుతంత్రం"

రానున్న జాతీయసమరానికి ప్రజలను సంసిద్ధపరచాలని జయప్రకాశ్ హెచ్చరిక

లక్నో, నవంబరు 4: "బ్రిటిషు సామ్రాజ్య పరిపాలనను తుదముట్టించడానికి భారతదేశం త్వరలోనే అంతిమ సమరాన్ని సాగించవలసివస్తుంది. ఇందుకు ప్రజలందరూ సిద్ధపడివుండాలి," అని జయప్రకాశ్ నారాయణగారు ఇక్కడికి 17 మైళ్ల దూరానవున్న బారిబంకీలో బహిరంగ సమావేశంలో నిన్న ఉపన్యసిస్తూ హెచ్చరిక చేశాడు.

"భారతదేశంలో బ్రిటిషువారి ఆధిపత్యం వున్నంతకాలం మన వివిధయుద్ధానంతర సమస్యలనూ పరిష్కరించుకోజాలము. రాష్ట్రాలలోనూ, కేంద్రంలోను మంత్రివర్గాలు ఏర్పడినంతమాత్రాన ఆధికారం భారతీయుల హస్తగతమైందని భావించడానికి వీల్లేదు. కేంద్రప్రభుత్వాన్ని స్థాపించినప్పుడు ఇచ్చిన అధికారాన్ని సైతం ఇప్పుడు తొలగించివేస్తున్నారు. బ్రిటిషు సామ్రాజ్యవాదులు తమ ఇష్టులనుతెచ్చి కేంద్రప్రభుత్వంలో చేర్చడానికి ప్రయత్నించారు; జయప్రదంగానే ఈ పనిని కొనసాగించారు. బ్రిటిషు రాజకీయవేత్తల దుస్సలహాలమీద ముస్లింలీగు ఈనాటి రాజకీయనాటకాన్ని ఆడుతున్నది. కేంద్రప్రభుత్వంలో ముస్లింలీగు చేరిందంటే, బ్రిటిషు సామ్రాజ్యవాదులే అందులో భారతీయుల స్వాతంత్ర్యకృషిని కుతంత్రంపన్ని కూలద్రోయడానికి చేరారన్నమాట.

ఆధునిక భారతదేశం పాలిటికి జిన్నా ఒక మీర్ జాఫర్. లీగ్ నాయకుడు బ్రిటిష్ వారిచేతుల్లో కీలుబొమ్మ లాంటివాడు. ముస్లిములకు, ఇస్లాంమతానికి ప్రమాదం ఏర్పడిందని జిన్నా పెడబొబ్బలు పెడుతున్నాడంటే దాని అంతర్థం భారత స్వాతంత్ర్యపథంలో లేనిపోని ఆటంకాలు కలిగించడమే.

ప్రపంచభద్రతకు ఆసియాదేశాల సహకారం అవసరం

శ్రీమతి విజయలక్ష్మిపండిట్

న్యూయార్క్, నవంబరు 4: మిత్రరాజ్య సమావేశానికి భారతదేశం తరపున వచ్చిన ప్రతినిధుల గౌరవార్థం "ఆసియా సంఘము" వారు నేడొక స్వాగత సన్మానం చేశారు. ఈ సందర్భంలో భారతీయ ప్రాతినిధ్య నాయకురాలైన శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఇలా ఉపన్యసించింది:—"ఆసియా ప్రజలందరునూ పరస్పర సహకారముతో మెలగవలెననీ, భవిష్యత్తును ఆచారించడంలో కలిసి కట్టుగా పాటుపడవలెననీ, విజ్ఞాపించుటకే నేనీ మిత్రరాజ్య సమావేశానికి వచ్చాను. ప్రపంచమునకు ఆసియాదేశీయుల సహకారము అందలేకపోయినట్లయితే, భవిష్యత్తు సురక్షితముగానూ సుఖముగానూ ఉండజాలదని నా అభిప్రాయము." బలిష్ఠమైన స్వతంత్ర భారత దేశము ప్రపంచ భద్రతకు ప్రాపుగా ఉండగలదనీ, ఆసియా అంతటికీ ధ్రువతారవలె మార్గదర్శికాగలదనీ, పెర్షియా ప్రతినిధి అమీర్ సాదర్ హుస్సేన్ ఆలాహుస్సేన్ ఉద్ఘాటించాడు.



జవహరలాల్ నెహ్రూ

"నెహ్రూ, నిష్టార్‌లు బీహారులో ఏమిచేస్తారో వేచివుండిచూద్దాము"

ఆరాష్ట్రవార్తలు తనకు కలవరపాటు కలిగిస్తున్నవని ప్రార్థనసభలో గాంధీజీ ప్రకటన

కలకత్తా, నవంబరు 4: గాంధీజీకి ఇది మౌనదినం. అందువల్ల నేటిప్రార్థనసభలో మహాత్ముడు వ్రాసివుంచిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందేశసారాంశం: "నిన్నటి ప్రార్థనసభలో ఉపన్యసిస్తూ బీహారు రాష్ట్రంనుంచి వచ్చిన వార్తను గురించి ముచ్చటించాను. ఈ వార్త నన్ను చాలా కలవరపెట్టింది.

"ముస్లిం ప్రయాణీకులను హిందువులు చిత్రవధ చేసినటు 'మార్నింగ్ న్యూస్' పత్రిక (ముస్లింలీగువారిది) ప్రకటించింది. ఆగ్రహ పరవశులైన అల్లరిమూకల బారినుంచి ముస్లిములు తప్పించుకొని పారిపోతున్నట్లూ, ప్రధాని పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లూ తెలుస్తున్నది. వివరాలు తెలుపకలసింది" మహిమ్ సాహెబు.

నెహ్రూ ఈ కింది సమాధానం ఇచ్చారు: "మార్నింగ్ న్యూస్ పత్రిక ప్రకటించినవార్త శుద్ధ అతిశయోక్తి, పైగా అస్పష్టంగాకూడ వున్నది. అల్లరులను అణచడానికి ప్రభుత్వం శక్తికొద్దీ కృషి చేస్తున్నది. చాలాచోట్ల పరిస్థితి తీవ్రంగానూ, ప్రమాదభరితంగానూ వున్నమాట నిజమే. నిష్టార్, నేనూ ఇక్కడేవుండిపోతున్నాము. పటేల్ లియాకత్ ఆలీలు ఢిల్లీకి వెళ్లుకున్నారు."

"నెహ్రూపంపిన సమాధానాన్నిబట్టి మార్నింగ్ న్యూస్ ప్రకటన అతిశయోక్తి అయినప్పటికీ స్థానపరిస్థితి తప్పకుండా ఏదనే నడుస్తున్నట్లూ పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లూ తెలుస్తున్నది. బీహారురాష్ట్రమంటే ఎంతో ఆదరణవున్న నాకు ఈ వార్త దుస్సహమై తోస్తున్నది. మతవైమనస్యమనే ఈ అంటువ్యాధి పాకిపోకూడదని తహతహలాడుతున్న నేను వర్తమానాన్ని విని భరించలేకపోతున్నాను.

కాంగ్రెస్ ప్రజాసంస్థ ముస్లింలీగు మన ముస్లిం సోదర సోదరీమణులకు చెందిన సంస్థ. కాంగ్రెస్ అధికారంలోవున్నచోట కాంగ్రెస్‌వారు ముస్లిములను కాపాడలేకపోతే, అక్కడ కాంగ్రెస్ ప్రధాని వుండి ఉపయోగమేమిటి? లీగ్ అధికారంలో వున్నచోట లీగ్ ప్రధాని హిందువులను రక్షించలేకపోతే, అక్కడ అసలు లీగ్ ప్రధాని ఎందుకు వున్నట్లు? తమ తమ రాష్ట్రాలలో ముస్లిం, హిందూ అల్పసంఖ్యాకులను రక్షించడానికి కాంగ్రెస్, లీగు ప్రభుత్వాలు మిలిటరీ సహాయాన్ని అర్థించినట్లయితే, ఈ రెంటిలో ఏ ప్రభుత్వమూ ఆపన్నసుఖంలో ప్రజా సామాన్యాన్ని ఆదుపాజ్ఞలలో వుంచలేక పోతున్నదన్నమాట. ఈ పద్ధతిని అవలంబిస్తే, భారతదేశంలో బ్రిటిష్‌వారి పాక్రాజ్యాధిపత్యం వుండనలెననే మనం ఉభయులమూ అర్థిస్తున్నామన్నమాట

పండిట్ నెహ్రూ, నిష్టార్ సాహెబుగారలు బీహారులో ఏమిచేయగలరో నిరీక్షిద్దాము. బీహారు హిందువులు తమ ఉన్మాదాన్ని త్యజిస్తారో లేదో చుద్దాము. రేపుబక్రీదుపండుగు. ఇది మనం ఒకరితోఒకరు కలహించుకోవలసిన సమయంకాదు. మహమ్మద్ సాహెబు (బెంగాలు ప్రధాని సురవర్దీ) రేపుఏమిచేస్తాడో చూద్దాము. భారతదేశంలోవున్న హిందువులు, ముస్లిములు, తదితర వర్గాలవారు రేపటినుంచి ఒకరితో ఒకరు స్నేహంగా వుండడం ప్రారంభిస్తే ఎంతో బాగావుంటుంది. మిలిటరీవారుగాని, పోలీసులుగాని ఇక ఆయుధాలు ప్రయోగించవలసిన అగత్యమే రాకుండా పోతే చాలా బాగా వుంటుంది.

మనం ఎప్పుడూ గూండాలను నిందించడం పరిపాటి అయింది. ఐతే ఈ గూండాలను సృష్టించడానికీ, ప్రోత్సహించడానికీ బాధ్యులం మనమేకదా. కాబట్టి, ఈ ఘోరకృత్యాలకు కేవలం గూండాలే కారణభూతులనడం సబబు కాదన్నమాట."

ఈ సందేశాన్ని శతీష్ చంద్రదాస్ గుప్తాగారు సభలో చదివారు.

బొంబాయి పరిస్థితి

బొంబై, నవంబరు 5: ఇక్కడ బక్రీద్ పండుగ ప్రశాంతంగా గడిచిపోయింది. రెండుచోట్లమాత్రం పోలీసులు తుపాకీ కాల్పులు కాల్పవలసివచ్చింది. ఈ కాల్పులలో ఎవరూ గాయపడలేదు. ప్రజాసమూహాలు కొన్నిచోట్ల రాళ్లువేయ ప్రయత్నించినవి. ఆరుగురికి కత్తిపోట్లు తగిలినట్లు తెలుస్తున్నది.

పోలీసులు, మిలిటరీవారు చాలా బందోబస్తు చేశారు.

పూనాలో ఇద్దరి అరెస్టు

పూనా, నవంబరు 4: కత్తులుతీసుకొని పోతున్నవారిని ఇద్దరిని ఇక్కడ రాత్రి అరెస్టుచేసినారు. పోలీసులు బందోబస్తుగా గస్తీతిరుగుచున్నారు.

పండిట్ నెహ్రూ ధీరవాక్కు

బీహారురాష్ట్ర సంక్షుభిత స్థలాల్లో నెహ్రూ, నిష్టార్ ప్రభృతులపర్యటన

అవసరమైతే విమానదాడులు సైతం జరగగలవని ప్రజలకు జవహర్లాల్ హెచ్చరిక

పాట్నా, నవంబర్ 4: "ఏ ముస్లిముని చంపవలెననే ఉద్దేశం మీకు వున్నట్లయితే, ముందుగా నన్ను చంపివేయండి. ముందు నన్ను చంపి నా శవంమీదుగా దాటివెళ్లి ఆ తర్వాత మీ ఇష్టంవచ్చినట్లు చేసుకోండి." అని కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఉద్రేకభరితుడై తారిగ్నా అనే పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించాడు. బీహారురాష్ట్రంలో ఇటీవల విపరీతమైన అశాంతి ఏర్పడిన ప్రాంతాలలో తారిగ్నా పట్టణం ఒకటి. ఈ పట్టణంలోని రైలు స్టేషన్ను ఈ మధ్య దగ్ధం చేశారు. అనేకమంది ప్రజలు హతులైనారు.

నెహ్రూ, నిష్టార్, బీహారు ఆర్థిక శాఖమంత్రి అనుగ్రహ నారాయణ సిన్హా రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ బారి గారలు, నౌమన్ మొదలైన ముస్లిం లీగు నాయకులు బీహారురాష్ట్రానికి చెందిన వివిధ సంక్షుభిత ప్రాంతాలలోనూ పర్యటనం చేస్తున్నారు. ఎల్లీ, కళ్యా, భక్తియార్పూర్, బీహార్ షరీఫ్ మొదలైన గ్రామాలను, పట్టణాలను వీరు స్వయంగా చూశారు.

ఎల్లీపట్టణంలో దుండగీళ్లు సాగించిన విధ్వంసక కృత్యాల ఫలితాలను, తగలబెట్టివేసిన ఇళ్లను నెహ్రూ చూశాడు. ఘర్షణలో పెద్ద బహిరంగసభ జరిగింది. హిందువులు, ముస్లిములు శాంతియుతంగానూ, సహకార భావంతోనూ కలసిమెలసి వుండడం అవసరమని ఈ సభలో నెహ్రూ ఉపన్యసించాడు. ప్రజలు తమ చిత్తంవచ్చినట్లు పశుప్రాయంగా ప్రవర్తించి, అరాజకానికి దారితీసినట్లయితే, ప్రభుత్వం సహించి ఊరుకోదునుమా అని కూడా హెచ్చరికచేశాడు. తోటి మానవులను హతమార్చడానికీ, ఆస్తిపాస్తులను ధ్వంసం చేయడానికి ప్రజలు పూనుకున్నట్లయితే, ప్రభుత్వం అతి కఠినమైన చర్యలకు దిగుతుందనీ స్పష్టపరిచాడు.

బీహార్ షరీఫ్‌లో మతవైమనస్య పరిస్థితి భయోత్పాతాన్ని కలిగిస్తున్నప్పటికీ, నెహ్రూ అక్కడ ఒక బహిరంగ సమావేశాన్ని జరిపి ప్రజలు ప్రశాంతంగా జీవించడం అవసరమని ఉద్బోధించాడు ఈ సభలో అబ్దుల్ రాబ్ నిష్టార్ కూడా ఉపన్యసిస్తూ, శాంతిని కాపాడవలసిందని ముస్లిములకు హితబోధ చేశాడు

బీహార్ షరీఫ్‌నుంచి తిరిగి వస్తున్నప్పుడే ఎల్లీగ్రామంలో బహిరంగసభ జరిగింది. నెహ్రూ రావడానికికొంత రోజునే ఎల్లీలో తీవ్రమైన అల్లరిజరిగింది. పాట్నా నగరంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించిన తర్వాత అబ్దుల్ నిష్టార్, నెహ్రూగారలు ప్రత్యేకరైలులో పర్యటనం ప్రారంభించారు. మొదట జెహానాబాద్‌కు వెళ్లారు. నెహ్రూ, నిష్టార్లవెంట బీహారు ముస్లింలీగు అధ్యక్షుడు హుస్సేన్ ఇమాం, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ అబ్దుల్ బారి అనుగ్రహనారాయణ సిన్హాగారలు, తదితర లీగ్ ప్రముఖులు, పత్రికా విలేఖరులుకూడా పాట్నా పశ్చిమభాగంలో (గయజిల్లాలో) జెహానాబాద్‌వరకు వెళ్లారు.

పూండూన్, నాడాల్, హనాబాద్ పట్టణాలలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రభుత్వం అల్లరులను అణచివేయడానికి అతి తీవ్రమైన చర్యలు తీసుకోడానికి ఏమాత్రం జంకదని నెహ్రూ హెచ్చరిక చేశాడు.

దుండగీళ్లు తమ కిరాతక కృత్యాలకు పశ్చాత్తాపపడి, ఇకమీదనైనా సన్మార్గంగా ప్రవర్తించక పోయినట్లయితే, ప్రభుత్వం దయా దాక్షిణ్యాలు హితం గా తుపాకీ కాల్పులకు, అవసరమైతే విమానదాడులకు ఉపక్రమిస్తుందని నెహ్రూ స్పష్టపరిచాడు.

ప్రతి బహిరంగ సమావేశంలోనూ పండిట్ నెహ్రూ ప్రజల అరాజకచర్యలను ఖండించాడు. స్వరాజ్యమంటే తమతో ఏకీభవించని ప్రజల గొంతులు నొక్కివేయడంకాదుసుమా అని నచ్చచెప్పాడు.

బీహారు రాష్ట్రంలో అధికసంఖ్యాకులు హిందువులు. ఈ హిందువులు అల్పసంఖ్యాకులైన ముస్లిములను రక్షించేవు

(2 వ పేజీ చూడుడు)

శుభోదయ పబ్లికేషన్సు
లిమిటెడ్, మద్రాసు.

ప్రకటన

శుభోదయ పబ్లికేషన్సు లిమిటెడ్, వారి నిర్ణీత కార్యస్థానము (రిజిస్టర్డు ఆఫీసు), ఇంతవరకు "నారాయణబాగ్" అనే పేరుతో పిలువబడుచున్నటువంటిన్ని, 30-10-46 తేదీన రిజిస్టరీ అయిన క్రయానంతరము "శుభోదయ" అను నామకరణము చేయబడినట్టిన్ని స్పెన్సరు హోటలుకు ఎదురుగానున్న మౌంటు రోడ్డులో, 38, నంబరు గల వారి స్వంత భవనమునకు మార్చబడినదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

సి. యస్. రావు అండ్ కంపెనీ లిమిటెడ్,
మేనేజింగు ఏజంట్సు.

1946 రేమండ్ రేడియోలు
ఆంధ్ర, దత్తమండలములు, ఉత్తర అర్కాడు జిల్లాలలో 1946 రేమండ్ రేడియోలకు మేము మాత్రమే డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడినామని తెలుపగోరుచున్నాము.
నేషనల్ ఇంజనీరింగు కంపెనీ,
379/A, ఎస్ప్లనేడ్, మద్రాసు.

నోటీసు

కనిగిరి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
స్మాలు నెం. 293/1945
వాది: వుమ్మడిశెట్టి వెంకటనరసయ్య.
ప్రతివాది: భీమన వీరయ్య.

ఈ నెంబరులో ప్రతివాదికి నేలు నోటీసుకున్నూ పాట నోటీసుకున్నూ 14-11-46 వాయిదా వేసియున్నారు. ప్రతివాదికి ఆక్షేపణలున్నయెడల ఆదినం 10 గంటలకు కోర్టువారికి తెలుపుకోవలసినది.

కనిగిరి 30-10-46 } వరగంటి నరసింగరావు, వాది వకీలు.

విశాఖపట్నం సబ్ కోర్టులో
O. S. 41/1941 E. P. 156/1944.
వారులు (D. Hs): మొసలికంటి రామారావు పంతులుగారు వగయిరాలు.
ప్రతివాది (J. Dr): సంజయూరి వెంకటరమణయ్య సా॥ప్రస్తుతం అవకాపల్లి తాలూకా దేశపాత్రునిపాలెం.

ఈ నెంబరు ప్రతివాది తాలూకు అవకాపల్లి తాలూకా దేశపాత్రునిపాలెంలో వుండుకున్న T D No 1117 రు యిరాం పట్టాదాఖలా సర్వే నెం 188/1 రు పర్మితి యు 2.58 సెంట్లు. సర్వే నెం 188/1/B రు పర్మితి యు 74 64 సెంట్లు వెరశి యు 77.22 సెంట్లు పర్మితి కల్గినటు వంటిన్ని సాలు 1-కి Peishcush & cess వగయిరాలు రు 30-5-9 పన్ను చెల్లుచున్నటువంటిన్నీ మెట్టభూములు 27-12-1946 తేదీని పగలు 11 గంటలు లగాయతు పయి కోర్టువారివలన బహిరంగ నుయిన ఏలము వేయించబడును. కనుక కొనవలసినవారు పయి వాయిదారోజున కోర్టుకు హాజరయి కొనుక్కోవలెను. కోర్టువారు వేయించిన ఏలం మదింపు రు 7500/- యింకా భోగట్టా తెలుసుకొన కోరువారు వాదుల తరపు అడ్వొకేటుగారి ఆఫీసులో తెలుసుకోవచ్చును.

విశాఖపట్నము 2-11-1946. } ఎ. రామమూర్తి, డిక్రీహోల్డర్సు తరపు అడ్వొకేటు.

టెండరు నోటీసు

ఆంధ్రవిశ్వవిద్యాలయము

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, 1947 సం॥రపు యూనివర్సిటి పరీక్షలకొరకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు, సీలువేయబడిన టెండర్లు, రిజిస్ట్రారుగారిచే 1946 నవంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 12గం॥లవరకు తీసికొనబడును. వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారు నుండి పూర్తివివరములు బడయవచ్చును.

వేలపు ప్రకటన

కాకినాడలోని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరువారి ఆఫీసులో 2-12-46 వ తేదీపగలు గం. 1 కు 6 సైరన్లు, 78 వేలు 2 స్విచ్చిలు, 1 ఆటోవైలరు, 1 ఎక్సైసు లేడరు, శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు గారివల్ల బహిరంగముగా వేలము వేయబడును. కారణములను చెప్పకయే ఎవరి పాటనైనను అంగీకరింపకపోవుటకు అధికారమును వారియందురిజర్వుచేసికొన్నారు. ఆఫీసుపనిచేయుగోజులలో ఉదయం 11 గంటల లగాయతు మధ్యాహ్నం 4 గంటలలోగా సదరు వస్తువులను వేలపు తటిపీలు మరతులను చూడవచ్చును.

తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
వాల్తుటీచిరోడ్, మదరాసు
బ్రాంచీలు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, యెగ్మూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం
బొంబాయిలోను, మద్రాసు ఫైనెన్సియల్ జిల్లాలోను అన్ని ముఖ్యమైనవర్తకాల్లో బ్రాంచీలు వల్ ఆఫీసులు కలవు
వారీచేసి. చందా వేయబడిన
మూలధనము రు. 59,96,600
చెల్లించినమూలధనము .. 50,79 613
నిధి .. 56,87,200
డిపాజిట్లు 17 కోట్లుపైగా
అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.
ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి
N B 101.

ఉత్తమమైన రకము! చౌకధర!
నిప్పుపెట్టెలు
మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

గంటల పంచాంగం

వ్యయ సం॥ కార్తిక శు॥ద్వాదశి
1946 సం॥ నవం 6 బుధవారం
బు॥ ద్వాదశి రా 9-5 తు॥ భా రా 12-42 వర్జ్యం ప 10.57 ల 12-29 కు.
శు॥ త్రయో॥ నవం 7 గురువారం
సు॥ త్రయోదశి సా 6-45 శే రా 11-0 వర్జ్యం ప 11-51 ల 1-20 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ కార్తిక శు॥ ద్వాదశి
బుధవారము

రాజేంద్రప్రసాద్ గారి విజ్ఞప్తి

"ఈ సంవత్సరము ఫిబ్రవరి మాసము మొదలు నేటివరకూ మనదేశ ఆహారస్థితిలో అభివృద్ధికరమైన మార్పు ఏమీ లేదు; అత్యంత క్లిష్టపరిస్థితిదాటిపోయినా నవంబరు డిసెంబరు మాసములు గడ్డుగానే ఉంటవి. ఇవాళ మనకు నాలుగు వారములకు సరిపోవునంతటి ఆహారధాన్యముమాత్రమె యున్నది. జననవరవరకూ మనకు పంటరాదు. కనుక ఈ రెండు మాసములలోనూ మనము ఇతర దేశములనుండి గోధుమలను దిగుమతి చేసుకొనక తప్పదు." అని కేంద్రప్రభుత్వ ఆహారశాఖా సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు సోమవారం కేంద్ర శాసన సభలో ప్రకటించిరి. బీహార్, అస్సాం రాష్ట్రములలో వరదల వల్ల కొంతపంట నష్టమైనదనియు, అయినను, ఇతర ప్రాంతములందు పంటస్థితి సంతృప్తికరముగ నెయున్నదని కూడ వీరు తెలిపిరి. ఆహారధాన్యముల కొరత జనవరి వరకు ఉండునని, ఆపిమ్మట వెనుకటంతటి విషమముగ లేకపోయినను, 1947 మే వరకు పరిస్థితులు కొంత ఆందోళన కరముగ నెయుండునని భారతప్రభుత్వ ఆహారశాఖ అధికారులు సెప్టెంబరు మాసములో అంచనా వేసిరి.

అంతర్జాతీయ ఆహారసంఘము వారు వాగ్దానముచేసిన ప్రకారము ఆహారధాన్యముల సప్లయి చేసియుండిన భారతదేశపుస్థితి ఇంతకంటె ఎంతో మెరుగుగ యుండెడిది. భారతదేశము సలభైలక్షల టన్నుల ఆహారధాన్యమును కోరియుండెను. కాని ఇంతవరకు భారతదేశమునకు దిగుమతిఅయిన మొత్తము ధాన్యము పదిహేడు లక్షల టన్నులకంటె ఎక్కువ లేదు. వీలైనంతత్వరలో ఇతర దేశములనుండి దిగుమతి చేసుకొనుటకు భారత ప్రభుత్వము ప్రయత్నము చేయుచున్నదనియు భారతీయులు ఇంకముందున్న గడ్డురోజులను కూడ వెనుకటివలెనే దాటగలరని తాము నమ్ముచుంటిమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు వెల్లడించిరి. ఇప్పటి పన్నెండు అవున్సుల రేషన్ ను ఇంకను తగ్గింపవలసిన అవసరమేర్పడదని కూడ వీరు ఆశించుచున్నారు.

దేశ ఆహారకొరత ఈ ఒక్క సంవత్సరమునకు మాత్రమే సంబంధించినదికాదు. భారతదేశమునకు సంబంధించినదే కూడా కాదు. 1950 వరకూ ప్రపంచ ఆహారకొరత తీరదని లోకోద్ధరణ సంఘ ఉద్యోగులు తెలిపియుండిరి. అందునిమిత్తము ప్రపంచ ఆహార ధాన్యనిధిని ఏర్పాటుచేయవలెనని కూడ ప్రపంచ ఆహార వ్యవసాయికసంఘమువారు సూచించిరి. ఇందుకు అమెరికా సమ్మతింపకపోవుట శోచనీయము. తన ఆహారధాన్యముల మిగులును రాజకీయ ప్రయోజనములకు ఉపయోగింప అమెరికా ప్రయత్నించుచున్నదన్న వాదము కేవలము నిర్హేతుకము కాదని ఇందువల్ల స్పష్టమగుచున్నది. కనుకనే ఆహార శాఖాసభ్యుడు భారతదేశము ఇతరదేశములనుండి రాగల దిగుమతులపై ఆధారపడుట వాంఛనీయము కాదనిరి. వ్యావసాయిక దేశమైన భారతదేశము ఆహారధాన్యముకొరకు అన్యదేశములపై ఆధారపడవలసియుండుట శోచనీయమే. కాని ఈదేశమున పండుచున్న 600 లక్షల టన్నుల ఆహారధాన్యము దేశజనాభాకు చాలదు. పంటను ఎక్కువచేసినగాని ఆహారసమస్య పరిష్కారము కాదు. ఇందుకు ప్రభుత్వము చేయుచున్న, చేయదలచిన పనులను వివరించుచు మరొకటియిదు సంవత్సరములలో 40 లక్షల టన్నులు ఎక్కువపంట రాగలదని రాజేంద్రప్రసాద్ గారు ప్రకటించిరి. ఈ పెరుగుదలఅత్యల్పమేనని కూడ వారు అంగీకరించిరి. ఎకరమునకు అర్థమణుగు పంటకు మించి ఉండదు. లోగడ కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖోద్యోగులీ విషయమై వివరముల తెలుపుచు పదిహేను సంవత్సరములలో ఇప్పటిపంటకు రెట్టింపు పండింపవచ్చునని సూచించిరి.

పంట అధికము కావలెనన్న అదనపు భూమిని సాగులోనికి తీసుకొనివచ్చుట, ఇప్పుడు సాగవుచున్న భూమిలో పంటను ఎక్కువ చేయుట జరుగవలెను. కేంద్ర ప్రభుత్వాధికారుల అంచనాప్రకారము 110.4 మిలియను ఎకరముల భూమి సాగుకు లాయికి అయి కూడా సాగుగాకుండ ఉన్నది. ఈ విస్తీర్ణములో ఎంత ఆహారధాన్యముల పండించుటకు అనుకూలముగ నుండునో విచారింపవలసియున్నది. ఇంత భూమిని సాగులోనికి తీసుకొనివచ్చుటకు ఎంతకాలము పట్టునో కూడ చూడవలసియున్నది. కాని సాగుభూమి విస్తీర్ణము హెచ్చుకు తగినట్టుగ పంట పెరుగుదల కూడ యుండవలెనన్న ఈ వ్యాపారము గిట్టుబాటుగ నుండవలెను. ప్రస్తుతము ఆహారధాన్యముల పండించుటకంటె వాణిజ్య పంటను పండించుట ఎక్కువ లాభదాయకముగ నున్నది. కనుకనే ఆహారధాన్యముల పండించుట యందు రైతాంగము తగినంత ఉత్సాహము చూపుటలేదు.

ధరల హెచ్చింపుకు తామిప్పుడు సమ్మతింప జాలమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు ప్రకటించిరి. అందుకు వారు తెలిపిన కారణములు కొంతవరకు సబబైనవే కావచ్చును. కాని మద్రాసురాష్ట్రమున బోనసుల నిచ్చి ధాన్యం ధరను దాదాపు నాలుగు రూపాయిలు పెంచినందువల్ల రైతాంగమునుండి ఎక్కువ ధాన్యమును సేకరింపగలిగినది. ఇతర పరిస్థితుల గమనింపక ధాన్యము ధరను మాత్రము హెచ్చు చేయవలెనను వాదము సబబైనదికాదు. కాని ప్రపంచములోని ఇతర ప్రాంతములందు భారతప్రభుత్వము ఇచ్చే ధాన్యమునకు ఇస్తున్న ధరకంటె ఈధరలు ఎక్కువ తక్కువగ నుండవలెను? వ్యవసాయ పరికరములు, విత్తనములు మున్నగునవి చవుక ధరలకు వ్యవసాయదారులకు అందచేయుచుంటిమని అధికారులు భావింపవచ్చును. కాని ఇంతవరకు ఈపంపకము అంత సంతృప్తికరముగ లేదు.

ఏమైనను ధాన్యముల ధరల విషయమై సర్ వి. టి. కృష్ణమాచారిగారి కమిటీ సిఫార్సుల పరిశీలనానంతరము ధాన్యము ధరల హెచ్చించుట యవసరమేనని ప్రభుత్వ అభిప్రాయ పడినట్టి మార్పుచేయుటకు తాము సందేహింపమని రాజేంద్రప్రసాద్ గారు హామీ ఇచ్చిరి. భారత రైతాంగము ఆహారశాఖాసభ్యుని విజ్ఞప్తి నాలించి, ఎక్కువగ పండింతురనియు, పంటలో తమ అవసరములు పోను మిగులును ఇతరుల వినియోగార్థ మిచ్చివేయుదురనియు, ఇందువల్ల రానున్న గడ్డురోజులను భారతీయులు యావన్మంది ఎట్టి ప్రమాదములు లేక దాటగలరని ఆశించుచున్నాము.

రాజన్‌బాబు ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నికి దిగుమతి అయినవి. ప్రపంచ ఆహార సంఘం భారతదేశం అవసరాలతోబాటు యావత్తు ప్రపంచ అవసరములనూ గుర్తించి ఆ ప్రకారం కోటాలను దిగుమతులను నిర్ణయించవలసియుంది. కనుక భారతదేశం ఎక్కువగా ఈ సంఘంపై ఆధారపడక ప్రత్యేకం ఇతరదేశాలతో ఏర్పాట్లు చేసుకొన్నది. కెనడానుంచి గోధుమను, ఆగ్నేయాసియా దేశాలనుండి బియాన్నీ తెప్పించుకొనుటకు ప్రయత్నించింది. ప్రపంచ ఆహార కొరతతోబాటు అమెరికాలో నావికుల సమ్మెకూడా భారతదేశానికి ఆహారధాన్యాలు అనుకున్నట్లు దిగుమతి కావడానికి విలుగాకుండా చేసింది. ఇందువల్ల 224,400 టన్నులకు సెప్టెంబరులో 110,000 టన్నుల ధాన్యం మాత్రమే అమెరికానుండి వచ్చినవి.

ఇరాన్, ఆబిసీనియాలనుండి గోధుమలను తెప్పించుటకు ప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి. అర్జెంటినాకు దివాన్ చమన్‌లాల్ వెళ్లి అక్కడి ప్రభుత్వంతో జరిపిన రాయబారాల ఫలితంగా ఇండియాకు 300,000 టన్నుల జొన్నలు రాగల అవకాశం ఏర్పడింది. ఇందులో అప్పటికే సగం రాసేరచ్చినవి.

బియ్యం విషయంలో ఇంతవరకు 247,000 టన్నులు దిగుమతి అయినవి. సయాం, ఇండోనీసియాలనుండి ఎక్కువగ రావాలి. సయాంనుండి అనుకొన్నంత ఎక్కువ బియ్యం రాలేదు.

ధాన్య సంగ్రహణ

ధాన్య సంగ్రహణ విధానం మద్రాసు ప్రభుత్వం చాలా సంతృప్తికరంగా అమలు జరిపింది. మిగులుగా రైతులవద్ద ఉన్న ధాన్యంలో నూటికి 94 వంతులు ప్రభుత్వం సంపాదించకలిగింది. బొంబాయి రాష్ట్రం నూటికి 60 వంతులు సంగ్రహింపకలిగింది ఇంక ముందు ఎలా ఉంటుందో చెప్పలేము. 1948 లో 20 లక్షల మందే తమ ఆహారధాన్యాల రేషన్ ప్రకారం తీసుకొంటూ వున్నారు. 1946 లో దాదాపు 15 కోట్ల మంది ఆప్రకారం తీసుకొంటూ ఉన్నారు.

ఇంత తక్కువగా దిగుమతులు అవుతూవుంటే మనం ఎలా ఈకష్టకాలాన్ని గడపగలిగాం అన్న ప్రశ్న వస్తుంది. మన ప్రజలు బాధలు సహించడానికి అలవాటు పడ్డారు. భారతదేశ ప్రజలు ఇంచుమించు ఎల్లకాలం కావల్సిన దానికంటె తక్కువ పదార్థాలనే తింటున్నారు.

ఇంక నిలవల విషయంలో ఇంతవరకూ 6 వారాలకు సరిపడే భాగ్యాన్ని ఆయా రాష్ట్రాల్లో ఉంచుతూ వచ్చాం. అది అతిక్రమించి ఇంతవరకూ జరుగుతూవచ్చింది. కాని ఇప్పుడు నాలుగువారాలకుమించి లేదు. కొద్దిరోజుల్లో బీహారుకు పంటరానున్నది. బీహార్, అస్సాంరాష్ట్రాల్లో వరదలవల్ల కొంతపంట నష్టమైంది. ఇతర ప్రాంతాల్లో పరిస్థితులు కొంతవరకు సంతృప్తికరంగానే ఉన్నాయి. మన ప్రజలు తుద్యోగకు ఆహుతి కారని భావిస్తాను.

కొన్ని మిగులు రాష్ట్రాలు మనకు ఇచ్చినదిగాక అదనంగా 45,000 టన్నులను తరుగు రాష్ట్రాలకోసరం ఇచ్చినవి.

ఇన్ని కలసివచ్చినందువల్ల క్లిష్టపరిస్థితులు దాటిపోయినవి. నవంబర్, డిసెంబరు మాసాలు గడ్డుగానే ఉంటవి. ఇతరదేశాలనుంచి ఇంకా గోధుమలను తెప్పించుకోవాలి. కొన్ని రాష్ట్రాలనుండి డిసెంబరు ఆఖరులోగా తిరిగి ఇస్తామని అప్పుగా తీసుకొన్నాం. ఇప్పుడు తిరిగి వారికి ఇచ్చివేయాలి.

ఈ దేశంలో పంటను ఎక్కువ చేయడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటూ ఉంది. రైతులకు విత్తనాలు, ఎరువులు సప్లయిచేస్తున్నాం. అయితే వల్లో 40 లక్షల టన్నుల పంట ఎక్కువ కావచ్చు.

పంటను ఎక్కువచేయుటకు ప్రభుత్వానికి సహాయపడి క్షామప్రమాదాన్ని నివారింపవలసిందిగా రైతులకు ఈ సభాసభ్యులకూ, శాస్త్ర పరిశోధకులకూ విజ్ఞప్తి చేస్తున్నాను.

లూనీ, మసానీ, కృష్ణచంద్ర శర్మ గారు మాట్లాడిన తరువాత సర్దార్ మంగల్‌సింగ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులనుండి ధాన్యం కొనడంగానే వారికొక రసీదు ఇవ్వాలనీ రైతులు ధరలు ఆప్పుడు తమకు అనుకూలంగా ఉంటే ఎప్పుడు ఆరసీదు నిచ్చి డబ్బుతీసుకోడానికి వీలుగా ఏర్పాటు చేయాలని సూచించారు.

బెంగాల్ అల్లరులు

5,018 మరణించిరి; 13,320 గాయపడిరి

కామన్సుసభలో ప్రకటన

లండన్, నవంబరు 4: మతకలహములలో జులై 1 తేదీనుండి అక్టోబరు 30 తేదీవరకు మరణించినవారి మొత్తం సంఖ్య 5,018 గాను, గాయపడినవారి సంఖ్య 13,320 గాను అంచనా వేయబడినదని ఇండియా సహాయ కార్యదర్శి ఆర్థర్ హెండర్సన్ నేడు కామన్సుసభలో ప్రకటించెను. ఈ సంఖ్యలలో తూర్పు బంగాళా అల్లరులలో మరణించినవారి సంఖ్య, గాయపడినవారి సంఖ్య చేరలేదని ఆయన చెప్పెను. పై సంఖ్యలలో విశేషభాగము ఆగస్టు కలకత్తా చిత్రవధతోసహా, కలకత్తా అల్లరులలో మరణించినవారు, గాయపడినవారునని ఆయన చెప్పెను.

తూర్పు బంగాళావిషయమై అంచనాలు లభింపలేదనీ, పనప్పటికి అచ్చటమరణించినవారి సంఖ్య తక్కువగా, కొన్ని వందలుగా నుండునని ఆయన చెప్పెను.

బీహారులో అక్టోబరు 25 తేదీన అల్లరులు ప్రారంభమై నప్పటినుండి మరణించిన వారిసంఖ్య 279 అని హండర్సన్ గారు చెప్పిరి.

పరిస్థితి అదుపులో నున్నది

బెంగాల్ గవర్నరునుండి వచ్చిన నివేదికల సారాంశము ఈక్రింది విధముగా నున్నదని ఆయన చెప్పెను: తూర్పు బంగాళములో నవకాళీటిప్పరాజిల్లాలు రెంటిలోను పరిస్థితులు అదుపులోనికి వచ్చినవి. దుండగీండ్రు మూకాలు యింకా పనిచేయుచున్నట్లు నివేదికలు సూచించుటలేదు. నవకాళీలో అక్టోబరు 16 నుండి, టిప్పరా జిల్లాలో అక్టోబరు 20 నుండి తీవ్రఘటనలేమియు జరిగినట్లు తెలియలేదు. అక్టోబరు 19, 23 తేదీలమధ్య సాండ్వీప్ ద్వీపములో కొంత సంక్షోభము బయలుదేరినది. హత్యలు, లూటీలు, గృహదహనములు కొన్ని జరిగినవి. ప్రజలలో భీతాహము ప్రబలెను. ఆద్వీపమునకు సైనికులు పంపబడిరి. ఆచ్చట పరిస్థితులు కొంచెము బాగుపడినవి."

మైమన్‌సింగు అల్లరులు

మైమన్‌సింగు అల్లరులలో 2 మరణించిరి. మూడుయిండ్లను తగులబెట్టిరి. 5 యిండ్లను దోచిరి. పోలీసులను పంపుటవల్ల అచ్చటి స్థితి పాటునకు వచ్చెను. కాని అచ్చట యింకను వైమనస్యములు పెరిగియున్నవి. అచ్చట 1800 సైనికులు, పోలీసు స్టేషన్లకుజెందిన పోలీసులుగాక 620 మంది ఆదనపు ఆయుధ పోలీసులు పనిచేయుచున్నారు. అక్టోబరు 22 తేదీన మాజీ శాసన సభ్యుడు గులామ్ సర్వరు అరెస్టు చేయబడెను. ఈతని మూలముననే అల్లరులు ప్రారంభమయ్యెనని నమ్మబడుచున్నది. 254 మంది దుండగీండ్రు అరెస్టు కాబడిరి. పోలీసు మిలిటరీ కాల్పుటచేత 31 మంది మరణించిరి, 39 గాయపడిరి.

టిప్పరాజిల్లాలో 160 చదరపుమైళ్ల మేరలోను నవకాళీలో 300 చదరపుమైళ్ల మేరలోను అల్లరులు జరిగినవి. ఈ ప్రాంతములలో జరిగిన దానివిషయమై పూర్తిగా సంగతులు తెలియలేదు. అనేకవేలమంది తమ యిండ్లనువదిలిపోవుటచేతను, ఇతరులు భీతచిత్తులుగానుండి సంగతులు తెలుపకుండుటచేతను సరియైన సంగతులు తెలియకొనుట కష్టమైనది. పోలీసులు, మిలిటరీవారు ప్రజలకు విశ్వాసము కలిగించువలకు సరియైన సంగతులు తెలియవు. విచారణ చేయుటకు యిద్దరు సీనియర్ సివిల్ సర్వీసు ఆఫీసర్లు అచ్చటికి పంపబడిరి. గవర్నరు తెలిపిన విషయములవల్ల మాత్రము పైనేను వివరించిన పరిస్థితి గ్రహపడుచున్నది.

40 గ్రామములపై దాడి

ఈ రెండు జిల్లాలలో 40 గ్రామములపై దాడి జరిగెనని యిప్పుడు తెలిసినది. ఇకమీదటవచ్చు వార్తలవల్ల ఈ సంఖ్య హెచ్చవచ్చును. గ్రామములకు గ్రామము తీసివేయబడెనని దీనికర్థముకాదు. అనేక సందర్భములలో దుండగీండ్రు తమ దృష్టిని గ్రామములలో హిందువులుండు ప్రాంతములపైనను, హిందూ గృహములపైనను కేంద్రీకరించిరి. నవకాళీజిల్లాలో 250 నుండి 300 గృహములవరకు దగ్ధమైపోయినవి. టిప్పరాజిల్లాలో 350 గృహములను లూటీచేసి తగులబెట్టిరని అంచనా వేయబడుచున్నది. ఇదిగాక మూడు పెద్దబజారులలో హిందూ దుకాణములు తగులబెట్టబడినవి. వీనిసంఖ్య తెలియదు. ఇండ్లవారు భయభ్రాంతులై యిండ్లువిడిచి పోవుటచేతకో పిల్లు, గృహదహనములు చాలా సుకరమయ్యెను. మరణించినవారి మొత్తము తక్కువగా, అనగా మూడుసంఖ్యల తరగతిలో నుండును. హత్యగావింపబడినవారి సంఖ్య సరిచూడగా నవకాళీలో 100 కి తక్కువగానే చంపబడిరని తేలినది. టిప్పరా సంఖ్యలు చాలా తక్కువగా నుండును. ప్రముఖ పౌరుల యిండ్లవద్ద బహుళముగా జరిగిన చిత్రవధల విషయమై విచారణ జరుగుచున్నవి. ప్రచురింపబడిన వార్తలు అతిశయోక్తులని మొదటి నివేదికలు ధృవపరుచుచున్నవి.

నవకాళీలో ఒక ప్రముఖునియింట 400 హత్యగావింపబడిరను ఆరోపణను విచారింపగా అచ్చట 21 హత్య గావింపబడిరని తేలినది. మరియొకచోట 50 మంది హత్య గావింపబడిరను ఆరోపణను విచారింపగా 12 మాత్రము హతులైనట్లు తేలినది.

కొంతమందిని తేవదీసికొనిపోయి యుండవచ్చును. కాని వాని విషయమై ప్రభుత్వమువారు సరిజూచి పంపిన సంఖ్యలు అందలేదు. బలవంతముగా మతాంతరులు గావింపబడినవారి సంఖ్య అధికముగానే యుండుననుట నిస్సంశయము. కాని యిందువిషయమై నిజము తెలుప ప్రజలు భయమందుటచేత యింకా చాలకాలము వరకు నమ్మకమైన లెక్కలు తెలియు అవకాశములేదు. మతాంతరులు గావింపబడిన వారి విషయమై నిజ సంగతులు కనుగొనవలసినదిగా యిద్దరు సీనియర్ సివిల్ సర్వీస్ అధికారులకు ఉత్తరువు గావింపబడినది.

సైనిక రక్షణ మొసంగబడునని హామీయిస్తూగా 50 వేల మంది శరణాగతులు తమ గ్రామములకు వెళ్లిపోవ నారంభించుచున్నారని తెలిసినది.

అల్లరులు

అల్లరులు జరిగిన ప్రాంతములకు 11 విమానములు, ఆహారపదార్థములు తీసికొని వెళుచున్నవి. రైళ్లలోగూడ కొన్ని ఆహారపదార్థములు పోవుచున్నవి. సహాయమునకుగాను కావలసిన మందులు అచ్చటనున్నవి. ప్రజలకు సహాయముచేయుటకు అనేక సంస్థలు పనిచేయుచున్నవి. తిరిగి తమ గ్రామములకు వెళ్లువారికి ద్రవ్య సహాయమునకు బట్టలు, దుప్పట్లు, పాత్ర సామగ్రి, ఇండ్లు కట్టుకొను సామగ్రి యొసంగుటకు యేర్పాట్లు చేయబడినవి. సహాయకార్యములకై నవకాళి, టిప్పరా జిల్లాలలో ,అడిషనల్ జిల్లా మేజస్ట్రేట్లు నియమింపబడిరి."

శోచనీయమగు ఈ అల్లరులను అంతము చేయు రెండు పక్షములవారిని కలియదీసికొని వచ్చుటకు అధికారులు సర్వప్రయత్నములు చేయుచున్నారని మీకు సంతృప్తి కలిగినదా? అని బట్లరుగారు అడుగగా 'ఈ మత కలహమును అంతము చేయుటకై హిందూ మహమ్మదీయ నాయకులు సమావేశము చున్నారను వార్తను బట్లరుగారు పత్రికలలో చూచియుందురు' అని హండర్సన్ గారు సమాధానము చెప్పిరి.

తూర్పుబెంగాల్ పరిస్థితి

కలకత్తా, నవంబర్ 4: "ఆయా గ్రామాలలో అక్కడక్కడ కొట్లాటలు జరిగినట్లు తెలుస్తూ ఉంది. పట్టణములో కొన్ని ఖూనీలు జరిగినవి. ఇంకా ఇతర నేరాలున్నూ జరుగుతూ ఉన్నవి." అని టెలిగ్రాము ఈరోజున బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు సురేంద్రమోహన ఘోషుకు నారాయణగంజ్ మున్సిపాలిటీనుంచి ఆనందమోహన్ పొద్దర్ పంపించినాడు.

నారాయణగంజ్ సబ్ డివిజన్ యావత్తూ హిందూ భయావహముగా ఉందనీ ధన ప్రాణాలను కాపాడడానికి మిలిటరి సహాయము అవసరమనిన్నీ పొద్దరు ఆతంతి వార్తలో తెలియచేసినాడు. నారాయణ్ గంజ్ జిల్లా కాంగ్రెసు కమిటి కార్యాలయమునుంచి హఫీజయనేను మరొక తంతివార్తను కలకత్తాకాంగ్రెసు కమిటి వారికి పంపించినాడు. నారాయణగంజ్ ఇలాకా అనేక గ్రామాలకు నిప్పుపెట్టినట్లున్నూ దోపిడీలు మొదలయిన దురంతాలు ఆయాగ్రామాలలో సాగుతూ ఉన్నట్లున్నూ దుండగులు పండిపంటను కొనివేసి దోపిడిచేస్తున్నట్లున్నూ తెలియచేసినాడు.

గ్రామీణులు భీతావహులయి అసంఖ్యాకులు పట్టణానికి పరుగెత్తుకొనివస్తూ ఉన్నారు.

అక్టోబరు 10 వ తేదీనాటి నవకాళీ స్థితి మాదిరిగా యిక్కడ పరిస్థితులు ఉన్నవి.

నెహ్రూ ధీరవాక్కు

(1 వ పేజీ తరువాయి)

దుకై తమ ప్రాణాలను సైతం అర్పించడానికి బదులుగా దారుణమైన జౌర్జన్య చర్యలకు దిగడం శోచనీయమని నెహ్రూ విచారపడ్డాడు. ఇంతటి ఘోరపరిస్థితులలో ప్రజలు 'గాంధీకీజై' 'జవహర్‌లాల్‌కీజై' అని నినాదాలు చేసినప్పటికీ, అవి తన చెవులకు ఏమాత్రం ఇంపుగా లేవని కూడా తెలియజేశాడు. ఈ ఘాతుక చర్యలవల్ల వీరందరూ దేశద్రోహులమని ఋజువుచేసుకున్నారనీ, స్వరాజ్య సాధనలో తీవ్ర ఆటంకాలను కలుగజేసిన వారైనారనీ కూడా పండిట్ నెహ్రూ గర్జించాడు

హిందువులు తమసర్వస్వాన్నీ త్యాగం చేసి అయినా ముస్లిములను రక్షిస్తామని ప్రేక్షకులందరూ హామీ ఇవ్వడం అవసరమని నెహ్రూ ప్రతి బహిరంగసభలోనూ పదేపదే కోరాడు. తూర్పుబెంగాలు సంఘటనలకు కక్ష సాధించ బూనుకోవడం ఉచితంకాదనీ, అందరూ తమ సర్వస్వాన్నీ బలిపెట్టయినా ముస్లిములను కాపాడవలసిందనీ హితబోధ చేశాడు. ప్రజలకు నయాన భయాన తాను చెప్పవలసింది, చెప్పగలిగింది చెప్పివేశాడు.

ప్రతిసభలోను ప్రేక్షకులు పండిట్ నెహ్రూ పెట్టిన చీవాట్లను, గడ్డించిన గడ్డిపులను తలవొగ్గినిన్నారు. సభలు పూర్తిఅయిన తర్వాత ప్రతిచోటా 'హిందూముస్లిం ఏక్ హో' అనేనినాదంచేశాడు.

రెండు స్టేషన్లలో కొంతమంది ముస్లిములువచ్చి, కొన్ని ప్రాంతాలలో తమ బతుకు ప్రమాదభరితంగా పరిణమించిందనీ అందువల్ల తమను మరొకచోటకు చేర్చడానికి అధికారులచేత ఏర్పాట్లు చేయించవలసిందనీ వేడుకున్నారు.

బీహార్ పరిస్థితులు శాంతించినవి

కలకత్తా, నవంబర్ 4: మిలటరివారు తెలియచేసిన వర్తమానాలను పట్టి బీహారులో పర్వవైషమ్యాలు చక్కపడుతున్నట్లుగా తోస్తూఉంది.

అల్లరిమూకలు ఇండ్లు తగులపెట్టడము తప్ప పాట్నా నగరము ప్రశాంతముగా ఉంది. పాట్నా సత్వారోడ్డుమీద దుండగులు తయారుఅయ్యే సరికి మిలటరి వారు తుపాకులు కాల్చినారు. ఆకుసరికి ప్రమాదము అయింది.

మొఖారా, మాంఘీర్, భాగల్‌పూరు, దినాపూరు, చాప్రా, దర్భాంగ, ముజఫర్‌పూరు, మొదలయిన పట్టణాలు ప్రశాంతముగా ఉన్నవి. నరాత్జాలో అల్లరిమూకలు మీద తుపాకులు కాల్చినారు. అయిదారుగురికి ప్రమాదము అయింది. పాట్నా మెయిన్‌రోడ్డుమీద గూర్ఖా పటాలాలు గస్తీ చేస్తూ ఉన్నారు. భీహార్ ప్రాంతాలలో ఇతరసేనలు గస్తీ ఉన్నవి.

పజలు అందరున్నూ ప్రశాంతముగాఉండవలసిందన్న డాక్టరు రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తినను కొన్నివేల కరపత్రాలు అచ్చువేసి పంచిపెట్టినారు.

పండిత జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభాయిపటేలు, లియాకత్ అలీఖాన్, సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్టారులు నల్లరు న్నూ కలసి చేసిన శాంతి స్థాపన విజ్ఞాపన భాగాలను కరపత్రాలగావేసి ఈరోజునవిమానములోనుంచి బీహారురాష్ట్రముఅంతటా పంచిపెట్టినారు,

మైమన్‌సింగు జిల్లాకాంగ్రెసు కమిటి కార్యదర్శి వినోదచక్రవర్తి బెంగాలు రాష్ట్రీయకాంగ్రెసు కమిటి అధ్యక్షుడికి ఈవిధముగా తంతివార్తను పంపించినాడు.

"ఈ జిల్లాలో కొన్ని గ్రామాలలో దుండగులు కట్టుదిట్టముగా బయలుదేరి దోపిడిచేస్తున్నారు. ఇండ్లు తగులబెడుతున్నారు. ఖూనీలుచేస్తున్నారు. అల్పసంఖ్యాక వర్గముగా ఉన్నవారిని హింసిస్తున్నారు. ఆయా గ్రామాలనుంచి స్త్రీలు పసిపిలలతో పారిపోయి వస్తున్నారట. ఇక్కడ శాంతాలో పోలీసుబలము తగినంతలేదు. పోలీసులనూ మిలటరీని ఇక్కడికి తక్షణము పంపించవలసి ఉంది"

పోలీసు కాల్పులతో ఢక్కానగరములో నిన్నటిదినము గాయాలు అ

ప్రత్యేకాక్షు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు మెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మదుర మిల్లు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధురమిల్లు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మథుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.

మేము నేతనేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు

పడుగునూలు - కోఆయార్న్ - కార్డుయారన్

కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్, మధుర.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని టెక్స్టయిల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తుపెట్టుకొనవలెను.

దాదాపు 68 సం.లు పేరు పొందిన

రాణిమార్కు పెంకులు



మాత్రమే వాడండి

మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది

పూర్తివివరములకు

కాలికట్ టయిల్ కంపెనీ

ఫెరోక్ (దక్షిణమలబార్)

అన్నిచోట్లను యేజంట్లు కలరు.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికినంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టుట ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారుస్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధము చేసినవేలు చెవిటివాడు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—ఆప్పా అండు కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

కంట్రోళ్ళు రద్దుచేయుటకు వీలులేదు

పేరాల సభలో మంత్రి కూర్మయ్యగారి ప్రకటన

చీరాల, నవంబరు 2: వేమూల కూర్మయ్యగారు గుంటూరుజిల్లాలో సంచారము చేయుచున్న ఇక్కడికివచ్చిరి. వారితో, యం. యల్. ఏ. పుట్టా సుబ్బయ్యగారు వచ్చిరి.

మంత్రిగారికి ట్రావెలర్సు బంగళాలో చీరాల కాంగ్రెసు యువకులు ఇటీవల వంగోలు సబ్ కలెక్టరుగారిచే ఏర్పాటుచేయబడిన రేమనింగు అడ్వయిజరీ సంఘము నిర్మాణములో గల లోపములను తెల్పుచూ ఆకమిటీని తిరిగి మార్పుచేయించమని కోరిరి. చీరాల రజకులకు దోబీఖానాలు ఏర్పాటుచేయించమని వారితరపున యం. వెంచయ్యగారు దెల్పిరి. తమ భుక్తములో చాలాకాలమునుండి యున్న భూములకు తమపేర పట్టాలయిప్పించమని చిన్న గంజాంనుండి కొందరు హరిజనులవచ్చి చెప్పుకొని వారికి కరణాలు కలుగచేయుచున్న యిబ్బందులు మొరపెట్టుకొని వారికి తగు సహాయముచేయమని కోరిరి. మంత్రిగారు అందరి విజ్ఞప్తులను సావధానముగా విని అందువిషయమై విచారించి తగుచర్య తీసుకొందునని దెల్పిరి.

మహాత్ముని విగ్రహ ఆవిష్కరణ

తరువాత మంత్రిగారు పేరాలవెళ్లి అక్కడ గ్రామస్థుల సహాయముతో శ్రీ తాడికొండ లక్ష్మీకాంతం గుప్తగారిచే ఏర్పాటుచేయబడిన మహాత్మాజీ విగ్రహమును మహాజన సమక్షమున జయ జయ ధ్వానములమధ్య, ఆ విష్కరణము గావించిరి. శ్రీ. పుట్టాసుబ్బయ్యగారు సభకు అధ్యక్షత వహించిరి. చీరాల పేరాల పట్టణ కాంగ్రెసు సంఘములు, పేరాల పౌరులు తరపున స్వాగతపత్రములు చదివి మంత్రిగారికి సమర్పించిరి. చీరాల పేరాలకు త్రుంచ్చక్తి, ఏర్పాటుచేయమనియు, వాడరేవును పోర్టుగా చేయమనియు, కంట్రోళ్లు తొలగించమనియు దెల్పుకొనిరి. పేరాల కమిటీవారు మద్రాసు ప్రభుత్వ టెక్నికలైటు పాలసీని సమర్థించుచుచూ, చేనేతపారిశ్రామికులకు నూలు సప్లైవృద్ధి చేసి వారి కష్టములను బాపమని కోరిరి. రామనగరులో శ్రీ॥శ్రీ॥ ఆంధ్రరత్నదుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి చేతతో జాతీయ పరిశ్రమ పాఠశాలను పెట్టించమని కూడ కోరిరి.

మంత్రిగారి జవాబు

మంత్రిగారు వినతిపత్రములకు జవాబు చెప్పుచూ కంట్రోలు ఉండడము వల్ల ఆహారపదార్థములు బీదవారికి భాగ్యవంతులకు సమానముగా సప్లయి అగుచున్నవనియు, బీదవారి శ్రేయస్సులో కంట్రోళ్ళు ప్రస్తుతం తొలగించుటకు వీలు లేదనిరి. వాడిరేవు విషయంలో అది కేంద్రప్రభుత్వమువారి విషయమనియు దాని విషయం తమకు పూర్తిగా తెలియదనియు పూర్తి వివరములు తెలుసుకొని తమకు చేతనైన సహాయము చేయుదుమనిరి. నూలు విషయంలో 100 కి 26 వంతులు ప్రస్తుతం సప్లయి అగుచున్నదనియు, యితరరాష్ట్రములకు గూడా సప్లయి కావలసిఉన్నదనియు, ఆవిషయం భారత ప్రభుత్వము వారి అజమాయిషీలో యున్నదనియు ప్రస్తుతం జరుగు సప్లయికన్న ఎక్కువ నూలు వచ్చుటకు అవకాశము లేదనియు చెప్పిరి. తతిమ్మాసంగతులు విచారించి తగు సహాయము చేయబడునని చెప్పిరి. భద్రపు ఉత్పత్తి, గ్రామ స్వయం పోషకమునకు గ్రామోద్ధరణకు హరిజనాభివృద్ధికి మద్రాసు ప్రభుత్వమువారు చేసిన పనిని మంత్రిగారు వివరించిరి. పుట్టా సుబ్బయ్యగారు కూర్మయ్యగారు చేసిన సేవ త్యాగమును కొనియాడిరి. మద్రాసు ప్రభుత్వము వారి ప్రణాళికను దెల్పిరి. అందరిని కాంగ్రెసును కాంగ్రెసు మంత్రి వర్గ చర్యలను బలపరచమని కోరిరి. మంత్రిగారు గాంధిమహాత్ముని విగ్రహమునకు కొబ్బరికాయలు కొట్టి కర్పూరహారతి నిచ్చిరి. స్వ. వి.

ఆలమూరు అనాథసేవాసంఘం

అలమూరు, నవంబరు 3: స్థానిక అనాథ సేవాసంఘానికి నరసింహదేవర సత్యనారాయణగారిని అధ్యక్షుడుగా, తోలేటి సూర్యనారాయణగారిని కార్యదర్శిగా ఎన్నుకొనడమైనది. ఈసంఘముతరపున బీదలకు 100 రూపాయల నిలువగల బట్టలు పంచిపెట్టారు.

హైదరాబాద్‌లో ప్లేగు

హైదరాబాద్ (దక్కన) అక్టోబర్ 31: హైదరాబాదునగరంలో అక్టోబర్ 9వ తేదీతో అంతమయిన వారంరోజులలో 32 మందికి ప్లేగు వ్యాధి వచ్చిందనీ, వారిలో 6 గురు చనిపోయారనీ అధికారులు ప్రకటించారు. నివారణ కార్యాలు చురుకుగా జరుగుతున్నాయి.

ఉ. వి. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణం

మద్రాసు ప్రభుత్వ పూనిక

భక్తవత్సలం, విశ్వనాథంగార్ల సంచార విశేషాలు

చికాకోల్, నవంబరు 1: "నాగావళీ, వంశధారా, మహేంద్రతనయ నదులనీరు వృథాగా సముద్రం పాలయిపోతోంది. ఈ నదులకు ఉపయోగకరమయిన చోట్ల రిజర్వాయర్లు కట్టి వ్యవసాయమునకు నీలగు పారుదల ఏర్పాట్లు చేయడానికి వెనుకటి ప్రభుత్వం శ్రద్ధవహించలేదు. వారి దృష్టి ఎంతసేపూ ఏ స్కీము అయినా అమలు జరిపితే అర్థికంగా ఎంత లాభముంటుందన్న దానిమీదనే వుండేది. నేడు మీ ప్రతినిధులమైన మేము అధికారంలో వున్నాము. మనలో అధిక సంఖ్యాకులకు తినతిండీ, కట్టుగుడ్డా, నిలవనీడా ఉండేందుకు చేయవలసిన పనులన్నీ చేయడం మా విధి. ఈనదులకు రిజర్వాయర్లు కట్టిస్తే వుత్తరవిశాఖలో క్షామం అడుగంటుకుందనడం నిజం. ఈరిజర్వాయర్ల నిర్మాణానికి పూనుకోవాలనే ఉద్దేశంతోనే మేమిప్పుడు ఈప్రాంతం చూడామని వచ్చాము' అని మన పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి ఎం. భక్తవత్సలంగారు ఇటీవల ఈ జిల్లాలో సంచారంచేసిన సందర్భంలో, ఏర్పాటైన సభలలోనూ, సమావేశాలలోనూ సెలవిచ్చారు.

భక్తవత్సలంగారితో పాటు మన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి తెన్నేటి విశ్వనాథంగారు కూడా సంచారంచేశారు.

అక్టోబర్ 29 తేదీ భక్తవత్సలం, విశ్వనాథంగారు స్థానిక ఎం. ఎల్. ఏ. లూ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు కార్యదర్శులూ ఆర్. డి. ఓ. ఎక్జిక్యూటివ్ ఎంజినీరు, హైవేస్ ఎంజినీరు, జిల్లావ్యవసాయాధికారి, ఇతర కాంగ్రెస్ నాయకులు వెంటరాగా వంశధారానదికి రిజర్వాయరు కట్టేస్థలం చూశారు. పాతపట్నం తాలూకా నివగాం గ్రామంలోగేదెల చంద్రశేఖరనాయుడుగారి అధ్యక్షతను జరిగిన వంశధారానది రిజర్వాయరు సంఘ మహాసభలో పాల్గొన్నారు. ఆపైన రిజర్వాయిరు సింగిడిగ్రామంవద్ద కట్టడమా, శాత్రగడ్డవద్ద కట్టడమా అన్నవిషయమై ఎంజినీరు సూచనలను, పటములనూ, నదినీ మాచి చర్చించారు. తర్వాత శ్రీకాకుళంలో ఒక పెద్ద బహిరంగసభలో పాల్గొన్నారు. విశాఖజిల్లా విభజన జరిగితీరుతుందనీ జిల్లా కేంద్రవిషయమై ప్రధానీ, రెవిన్యూమంత్రి ఆలోచిస్తున్నారనీ, ఏటిగట్టు 47 లో కట్టడమువుతుందనీ, నీటిసప్లయి స్కీములు ఆలోచనలో వున్నవనీ తెలియచేశారు.

తర్వాత నారాయణపురంవద్ద నాగావళీ నదికి ఆనకట్టకట్టే ప్రదేశం చూశారు. ఆపైన గార వెళ్లారు. ఫిర్కా అభివృద్ధి స్కీము నిర్వహణచూశారు. బహిరంగ సభలో ఈస్కీమును అమలుపరచడంలో ప్రభుత్వ ఆశయం తెలియచేశారు. కళింగపట్నంలో ఉపన్యసిస్తూ మైనరు లేవులకు కొత్తస్కీము ఒకటి ఉన్నదనీ, దానివల్ల కళింగపట్నం మంచి వ్యాపార కేంద్రం అవుతుందనీ అన్నారు.

ఆపైన మిలియాపుట్టిలో జరిగిన ఇరిగేషన్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వస్కీములనూ, ఆశయాలనూ వివరించారు. తర్వాత ఆనకాపల్లి దగ్గర శారదా ప్రాజెక్టును చూశారు. కవిటిలో 'గెణామరిగడ్డ' 'బాహుబా' ల విషయమై ప్రజల కోరికలను విన్నారు. బారువలో మహేంద్రతనయ ఆనకట్ట, చెరువుల మరామత్తు త్వరలో జరిగేటట్లు చేస్తామన్నారు. బరంపురంలో బాహుబా ప్రాజెక్టు త్వరలో నిర్మించడమవునని తెలియజేశారు.

ఉ. విశాఖ కాంగ్రెస్ వ్యవహారములు

కాంగ్రెస్ కార్యదర్శికి 40 మంది సభ్యుల విజ్ఞప్తి

కటకము, నవంబరు 1: ఉత్తర విశాఖ జిల్లాలో కాంగ్రెసు సభ్యులైన కొందరు నిరంకుశముగా ప్రవర్తించుచున్నారని, వెంటనే జోక్యము కలిగించుకొని ఈ నిరంకుశత్వమును మాన్పవలసినదని ఉ. విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు 40 మంది ఏ. ఐ. సి. సి. కార్యదర్శికి విజ్ఞప్తి పంపియున్నారు. రాబోవు ఎన్నికలలో జిల్లా బోర్డును వశపరుచుకొనవలెనను ఉద్దేశ్యముతో ఈ కాంగ్రెస్ వారులు 'ఫాసిస్టు పద్ధతుల' నవలంబించుచున్నారని, దొపిడులు, గృహదహనములు, లూటీలు చేసెదమని ప్రతిపక్షవర్గమువారిని బెదరించుచున్నారని వారు ఆరోపణ గావించుచున్నారు.

ఉ. విశాఖజిల్లా ఇరిగేషను గ్రామాభివృద్ధి సంఘమువారు పై 40 మంది సభ్యులతో కలిసి ఇందువిషయమై ఏ. ఐ. సి. సి. కార్యదర్శికి ఒక తీర్మానమును పంపియున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఎంచుకొనుటను వెంటనే ఆపివేయు ఉత్తరువులు జారీచేయు టత్యవసరమని ఏ. ఐ. సి. సి. కార్యదర్శికి విన్నవించుటకు ఈ సంఘమువారు తమ ప్రతినిధుల నిద్దరిని ఢిల్లీకి పంపియున్నారు. ఎన్నికలను వాయిదా వేయవలసినదని మద్రాసు ప్రభుత్వమువారిని ప్రార్థించియున్నారు.

తుంగభద్రలో పుట్టిముంపు

త్రాగుబోతుల దుర్మరణము

హుస్సేనపేట, నవంబరు 2: హైదరాబాదు ఇలాకా నిరాబాదుగ్రామములోని కల్లు అంగడికిపోయి త్రాగివస్తున్నవారు కొందరు కొప్పరిక(పుట్టి) లో తుంగభద్రానదిని దాటి వచ్చుచుండగా వారి విశిత్వ చేష్టల వల్ల ఆకొప్పరిక నదీగర్భమున మునిగిపోయి 6 గురు కనపడలేదని తెలియుచున్నది. కొప్పరికలో విశేషముగా జనము వుండినట్లున్నూ ఈదుకొని గట్టుచేరినవారు కొందరేననీ, ఆకారణమున మరణించిన వారి సంఖ్య ఇంకా అధికముగానే యుండుననీ పలువురు అనుకొనుచున్నారు. ఈదుర్మరణమునకు పాల్పడిన వారిలో స్త్రీలును, పిల్లలును గలరట. స్వ. వి.

పొన్నపల్లి రామావధాన్లుగారి నిర్యాణం

నర్సాపురం, నవంబరు 2:

ఆంధ్రదేశంలో వేద, శాస్త్ర, స్మార్త ధర్మశాస్త్రవేత్తలలో అగ్రగణ్యులైన పొన్నపల్లి రామావధానులుగారు మొన్న ఉదయం 6 గంటలకు నర్సాపురంలో తమ గృహమందు దివంగతులైనారని తెలియపర్చుట కెంతయో విచారించుచున్నాను. చనిపోవునప్పటికి వీరి వయస్సు 86 సంవత్సరములు. (స్వ. వి.)

ఆం. రా. ఎలిమెంటరీ టీచరు-మేనేజర్సు ఏసోసియేషన్

గుంటూరు, నవంబరు 1: ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీ టీచరు మేనేజర్సు ఎసోసియేషను సర్వసభ్య సమావేశం నవంబర్ 10-న గుంటూరు హిందూ కాలేజీలో జరుగునని, కట్టూరి చంద్రమౌళిగారు అధ్యక్షత వహిస్తారనీ, అన్నాప్రగడ కామేశ్వరరావు, మేడూరి నాగేశ్వరరావు, మద్దిసుందరనంగార్లు పాల్గొంటారనీ ఎసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పరిపూర్ణయ్య నాయుడు, జి. ఎస్. శర్మగార్లు ప్రకటిస్తున్నారు.

గుర్వాయపాలెములో సౌభాగ్య నికేతనము

కాకినాడ, నవంబరు 1: కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా గుర్వాయపాలెములో గాది చినపీర్రాజుగారి యాజమాన్యాన, కాకినాడ సౌభాగ్య నికేతనం (చితతు శరణాలయం) శాఖ ఒకటి ఏర్పాటు అయినదనీ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని నిరాధారులగు చితంతువులకు వివాహమునకరకూ అక్కడ రక్షణ ఇస్తారనీ మంచికంటి రాజారావుగారు వ్రాస్తున్నారు.

తిరుపతిపట్టణ విద్యార్థి కాంగ్రెసు

తిరుపతి, అక్టోబర్ 30: తిరుపతిపట్టణ విద్యార్థి కాంగ్రెసుకు పి. నారాయణరెడ్డిగారు అధ్యక్షులుగానూ; ఎ. దశరథన్‌గారు కార్యదర్శిగానూ ఎన్నుకోబడిరి.

స్థాపితము 1923

కుష్ఠు, బొల్లి, సుభరోగాడులకు మావద్ద గ్యారంటీ చికిత్సను బొందుడు.

యస్. యస్. రెడ్డి & కో.,

గోపాలపురం తూ. గో. జిల్లా.

(వయా) తణుకు. M. S. M.

పిల్లల బల్ల జబ్బులు

ఉపేక్షింపకుడు-

ఈ రోగారంభ చిహ్నములు తెలిసికొనుడు

మలబద్ధకము, డోకులు, నీళ్ళవిరేచనములు, ప్రేగు జబ్బులు, నిలకడలేని కొద్ది జ్వరము, ఆకలి చురుకుదనము లేకపోవుట, మందగొడితనము, చిరాకుదనము, కొద్దికొద్దిగా పొట్టపెరుగుట, మొదలగునవి. వ్యాధి సుపేక్షించినచో ముదిరి యీ క్రింది లక్షణములు కన్పించును:— 'లివరు' గట్టిపడుట, వుబ్బుట, పచ్చకామెర మున్నగునవి.

తగినజాగ్రత్త తీసికొనుము:

లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు అయిన జమ్మి వెంకటరమణయ్యగారి కుమారునితో సంప్రదించుడు. వారు దిగువ స్థలములయందు ఆయా తేదులలో, ఉదయము గం॥ 9-11 గంటలకు మధ్యను, సాయంకాలములందు 3 గం॥ 5.30 కు మధ్యను లభించెదరు.

స్థలము.	తేదీ.	అడ్రసు.
నెల్లూరు	8-11-46	మెసర్సు సి. సుబ్బారావు అండ్ సన్సు, కెమిస్టులు - ట్రంక్ రోడ్.
తెనాలి	9-11-46	జి. హనుమంతరావుగారు, కెమిస్టులు జనరల్ మర్చెంట్సు.
గుంటూరు	11-11-46	మెసర్సు మెడికల్ అండ్ ఆప్టికల్ ఎంపోరియం, అగ్రహారము.
బెజవాడ	12,13-11-46	"లివర్ హ్యూర్" బ్రాంచి ఆఫీసు, గాంధి నగరము.
గుడివాడ	14-11-46	శ్రీ గౌరీ ఆయుర్వేద ఔషధ నిలయము.
మచిలీపట్టణము	15-11-46	మెసర్సు ఆనంద ఫార్మసీ.
ఏలూరు	16-11-46	మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, మెయిన్ రోడ్.
రాజమండ్రి	18-11-46	మెసర్సు ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, మెయిన్ రోడ్.
కాకినాడ	19-11-46	మెసర్సు సిటీ ఎంపోరియం, కెమిస్టులు, జనరల్ మర్చెంట్సు, మెయిన్ రోడ్.
విశాఖపట్టణము	21-11-46	మెసర్సు వైజాగ్ మెడికల్ స్టోర్సు, మెయిన్ రోడ్.

మిగతా వివరములకు:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,

H. O. మైలాపూర్, మద్రాసు.

బ్రాంచీలు: గాంధినగర్ బెజవాడ, రాజాబజారు, విజయనగరము.

IODISOL అయోడిసాలు

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, పురుగులు, చిడుము మున్నగువాటి మూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు: వెల సీసా ఒకటికి రు. 2/-

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు. 3.
శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటి.
ఎం. సి. ఏ. హ్యూథ అండ్ కో, 20 డాన్స్రీడ్, కొలంబో.

THE SOUTH INDIAN MFG., CO., MADURA

రూ. 5000 - బహుమతి

"ఆటోజెక్" (విటమిన్ టానిక్కు) 24 గంటలలో జీవశక్తినీ, బలాన్నీ అద్భుతంగా పెంపొందించును. దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు తేలికగా కన్పింతురు. శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అపరిశుద్ధ రక్తము, చర్మవ్యాధి, నిరుత్సాహము, నిద్రాశూన్యత—వీటిలో దేనివల్ల బాధపడుచున్నను ఇంగ్లండులో హూపర్ లేబరేటరీ లిమిటెడ్ వారిచే కనిపెట్టబడి, ప్రొఫెసర్ ఏ. సి. పార్కర్‌గారి స్వంత అజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెక్ (టానిక్కు)మీకు క్రొత్త ఆశను కలిగించును. మంచి ముఖము, మాంసపుష్టి, రక్తసమృద్ధి, ఎముకపుష్టిలేని లక్షలకొలది హతభాగ్యులకు, యిది దైవదత్తమైన మహావరముగా పనిచేసినది. ఆటోజెక్ వుపయోగించడంవల్ల నీస్వరూపంలో ఆకస్మికమైన మార్పును చూడగలవు. ఇది ముఖలావణ్యమును పెంచి, తూకమును హెచ్చించి, నేత్రములలో క్రొత్త కాంతిని నెలకొల్పి, చెక్కిళ్లలోనూ, పెదవులలోనూ గులాబిరంగును చేకూర్చును. అతి దుర్బలుడుకూడా అనుదినమూ 1 పౌనువెన్నను తిని అరిగించుకొనుటకు తగినంత ఆకలిని పెంపొందించును. గొప్పశాస్త్రవేత్తలు అనుభవశాలురైన వైద్యులూ, యీ ఔషధప్రభావమునకు ముగ్ధులైనారు. దీన్ని పుచ్చుకొన్న శతవృద్ధు యువకుడైనాడు. నీవు మరీ సన్నగా వుంటే యిది పుచ్చుకొనుట మొదలుపెట్టిన వారమురోజులలో నీ తూకము 5 నుండి 10 పౌనుల వరకు పెరుగును. మృగులమై నవ నవలాడే నీ చిన్నవాటి చర్మసౌకుమార్యమును సంపాదించగలవు. వెంటనే 'ఆటోజెక్' సేవించుట ఆరంభించి, బలిష్ఠవై ఆరోగ్యశాలివై యువకుడవై శతాయువుకమ్ము.

'ఆటోజెక్' సామర్థ్యాన్ని బలపరచునూ యివ్వబడిన యోగ్యతాపత్రికలు, అసత్యములని ఋజువుపరచువారికి రూ 5,000 బహుమతి యివ్వబడును. పుచ్చుకోవలసిన పద్ధతులతో కూడా సీసా 1 కి వెల రూ 5 మాత్రమే. (ప్యాకింగు, తపాలా ఖర్చులు ప్రత్యేకము) ఆర్డరు పంపునపుడు అంగ్లములో మీ పేరు, చిరునామా స్పష్టముగా పెద్ద అక్షరములతో విడిగా వ్రాయుడు.

పెద్ద కెమిస్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.

గమనిక:—ఏకారణము వల్లనైనా, మీ కెమిస్టు, "ఆటోజెక్" మీకు అందించలేకపోయినచో, పరాపరి మా యీక్రింది ఇండియా ఆఫీసుకు వ్రాయుడు.

THE OTOGEN DEPOT,
India Office,
27, Nicholson Road, LAHORE.

అన్నిబాధలను, నొప్పులను వెంటనే నివారించుటకు

కాస్పిన్

నమ్మకమైన నిరపాయకరమైన బాధానివారిణి.

ట్యూబులలో గాని, ప్యాకెట్లలో గాని దొరకును.



బెంగాల్ కెమికల్

ఏజెంట్లు: ఎన్. దేశాయ్ గౌండరు అండ్ కో, 41, బజారువీధి, మద్రాసు



మీకు కావలసిన రైసు మిల్లర్లు, డిమిషనులు, కాయ మిల్లు పవుసిట్లు వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ ఇదేగాక మిషనరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు

20/బి, యెర్రబాలుచెట్టి వీధి,

జి. టి. మద్రాసు.

పవిత్ర చీట్లపేకలు!!

రీగల్, సొసైటీ, గ్రేట్ బాంబే బ్రాండులు.

బోనువర్తులకు ప్రత్యేక తగ్గింపువరలు.

వివరములకు: పో బా. 468, బొంబాయి

ఈదేశం మనది కాబోతోంది

మాట్టా, పనితీడీ మనమే తయారు చేసుకోనే పవరు మెట్టెదో మన ఆరోగ్యం కూడా మన మందులతోనే బలపడుకొనటయా నట్టిదే.

ప్రబల మహాలికాసారము

జె. డబ్ల్యు. డిపాస్ గ్లైప్‌టానిక్

విదేశపు మందులేమీ కలియనిది, పిన్నలకేగాక పెద్దలకు కూడాను, వివరాలన్నీ మందులోగలవు. మొదటి మోతాదుకే గుణము కనిపించి విదేశవస్తు వ్యామోహమును నివారింపగల దిదియే.

సీసా 1 కి రూ 1-8-0

సమోసా 1 డౌన్సు సీసా 0-7-0

అన్ని అంగళ్లలోనూ దొరకును.

సోల్ ఏజెంట్లు:

వి. యస్. నారాయణ సన్సు,

హెడ్ ఆఫీసు, కాకినాడ.

వి. రాజగోపాలన్,

బద్రిస్ వీధి, జి.టి. మద్రాసు.

కుష్ఠు, బొల్లి

వగైరా చేతివర్చులు, పెగ, పనాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాదలాగు ఉచితము. జి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, కే. రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

బెండరు

గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

బెజవాడదగ్గర గుణదలగ్రామములోని హైడ్రో పవర్ స్టేషను ఆవరణలో క్రింది బిల్డింగులు కట్టుటకు, సీలుచేయబడిన టెండర్లు దినవ సంతకము దారుకు 1946-వ సం॥ డిసెంబరు 9-వ తేది మధ్యాహ్నము మూడుగంటలకు లోపుగా చేరునట్లు పంపుకొనవలెను.

(i) 2 E టైపు క్వార్టర్లు గల మూడు బ్లాకులు.

(ii) 2 F టైపు క్వార్టర్లు గల ఆరు బ్లాకులు.

(iii) 2 G టైపు క్వార్టర్లు గల ఏడు బ్లాకులు.

(iv) ఒక డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీరు ఆఫీసు.

(v) ఒక గ్యారేజి.

టెండరు సెట్లు, మొత్తముల షెడ్యూలు క్రింది యే ఆఫీసులలో సైనా క్రమముగా రు 9/- రు 2/- చెల్లించినవారికి మాత్రమే యివ్వబడును.

(i) క్రింది సంతకముదారు.

(ii) ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్, ట్రాన్సమిషన్ కైస్ కన్‌స్ట్రక్షన్, ఏలూరు.

(iii) సూపరింటెండింగు ఇంజనీరు, ఆంధ్ర పవర్ సిస్టమ్, బెజవాడ.

సర్టిఫికెట్లతో సహా టెండర్లు ఈ ఆఫీసులో దాఖలు చేయబడవు. టెండర్లు పరిశీలింపబడవు.

(సం) పి. ఎం. చెంగప్ప, 26-10.

సూపరింటెండింగు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ బ్రాంచ్.

22, నార్తుబీచ్ రోడ్డు, మదరాసు.

కావలెను

క్రొత్తది స్టాండర్డు టాకీస్ ప్రొజెక్టర్ కంప్లీట్ రెడీ డెలివరీ యివ్వగలవారు. కావలయువారు పోస్టు బాక్సు నెం. 4, గుంతకల్లుకు వ్రాయండు.

100 దేశీయ నాయకులు

సినిమా స్టారులు మొదలైన ఫోటోలు అద్దుపేపరు పైని ప్రింటుచేయబడినవి 100 ఫోటోలు 8 పాకెటు రైజు అల్బమ్‌లో వి. పి. పి. ద్వారా రు 3/- లు. ప్రతి పట్టణమున ఏజెంట్లు కావలెను.

జిన్ బాల ఏజెన్సీలు, రాజమండ్రి.

పేరు చూచుకొనుడు

SONGSTER GRAMOPHONE NEEDLES

వ్యాండు చిందకుండ చూడుడు

Made by J. STEAD & Co. Ltd., SHEFFIELD, Eng

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras

నాయకుల గురించిన సి.ఐ.డి. రిపోర్టులు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 4: నేటి అసెంబ్లీ సమావేశంలో సర్దార్ మంగళసింగు వేసిన ప్రశ్నకు హోం శాఖా సభ్యుని తరపున సమాధానమిస్తూ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోనికి రాక పూర్వం, జాతీయ నాయకులకు సంబంధించిన కొన్ని కాగితాలు అవసరంలేని కారణంగా సమాచారసంస్థలో నాశనంచేయ బడ్డాయని, శ్రీ మీనన్. సి. రాజగోపాలాచారిగారన్నారు. ఏ కాగితాలూ సప్రరుపబడలేదు. ప్రభుత్వ కార్యాలయం ఏ కాగితాలు పాడుచేయబడలేదు.

ఈవిషయమై తాత్కాలిక ప్రభుత్వం ఏవిధమైన దర్యాప్తు చేయ లేదు. ఈసందర్భంలో ఏవిధమైన చర్య కైకొనుటకు ప్రభుత్వం తలపెట్టలేదు.

సర్దార్ మంగళసింగు: అన్ని రాజకీయ పక్షవాయకులకు సంబంధించిన కాగితాలు నాశనంచేయబడినవా? లేక బక్కకాంగ్రెసు నాయకులకు సంబంధించినవి మాత్రమేనా?

జవాబు: ఈప్రశ్నకు సమాధానం చెప్పాలంటే గుప్తంగా ఉంచవలసిన విషయాలను బయటపెట్టవలసి వస్తుంది. నవ్వు

శ్రీ కాంక్ శేఖర సహాయ్: నాయకుల విషయంలో మళ్లీ కొత్త పైళ్లు ప్రారంభించారేమో తెలుపుతారా?

జవాబు: అలాంటి సలహాకు నేను పూర్తిగా వ్యతిరేకిస్తాను. కాని ఈప్రశ్నకు సమాధానం చెప్పితే చెప్పరాని కొన్ని విషయాలు బహిరంగ పరుపబడతాయి.

సేఠ్ గోవిందదాసు: ఆ కాగితాలు అవసరంలేదని తామెలా అనుకోగలిగారు.

ప్రశ్న: ఆ సమాధానం మాత్రం చెప్పడానికి వారు అధికార మివ్వబడింది.

లాలాదేశబంధు గుప్తవేశ మరియొక ఉపప్రశ్నకు సమాధానమిస్తూ, పూర్వం అధికారంలో ఉన్నవారికి ప్రస్తుతం అధికారంలోనికి వచ్చిన వారికి మధ్యశీఘ్ర సంఘర్షణ జరిగిందని తత్సంఘర్షణ ఫలితాన్ని తప్పించుకోడానికి ప్రయత్నించడం నిష్ప్రయోజనమని రాజగోపాలాచారిగారన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు. "కమ్యూనిస్టు సమాచార సేకరణశాఖతో నిమిత్తంలేకుండా ఏ ప్రభుత్వం తన కార్యకలాపాలను నిర్వర్తించలేదు ఏయేమార్గాల ద్వారా రహస్య సమాచారాలను యీశాఖ సంపాదిస్తుందో అమార్గాలను మనం కాపాడక పోయినట్లయితే యీ శాఖ కుండి విశ్వాసపాత్రమైన సహాయాన్ని సేవను మనం పొందలేము. ప్రభుత్వం మారినప్పుడల్లా ప్రభుత్వంలోనియుక్తులైన సభ్యులు అవహేళనకు, శిక్షకు పాత్రులుగా చేయడం తగనిపని కాబట్టి ప్రతిపక్షం ప్రభుత్వాధికారాన్ని స్వీకరించినప్పుడు ప్రభుత్వోద్యోగులు అవహేళనకు లోనుగాకుండా చూడవలసిన అవసరం అన్ని ప్రజాస్వామిక ప్రభుత్వాలలో పరిరక్షింపబడాలి.

మిస్టర్ అహమ్మద్ వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, రక్షణశాఖా కార్యదర్శి, బ్రహ్మనుంచి అన్ని భారతీయ సైన్యాల ఉపసంహరణ ఎప్పుడు జరుగుతుందో తనకు తెలియదని ప్రభుత్వం యీ విషయమై యింకా ఆలోచిస్తుండడము చేత తానిప్పుడేమీ చెప్పలేనని అన్నాడు

ప్రశ్న: బ్రహ్మకు భారత సైన్యాలను పంపుటకు సంబంధించిన అన్ని కాగితాలను శాసనసభ యెదుటపెట్టుటకు ప్రభుత్వం చే ఉద్దేశింపబడిన?

జవాబు: లేదు. అలా చేయడం పార్లమెంటరీ ఆచారానికి విరుద్ధం.

ప్రశ్న: ఈ సందర్భంలో, ఇరాక్, ఇరాన్ ప్రభుత్వాలు తమ అనుమతిని తెలిపినవా?

జవాబు: లేదు.

ఇతరదేశాలు తమ సైనిక బల సంపత్తి ఎంతో బయట పెట్టనంత కాలం, ఎదేశాలలోని భారత సైన్యాల సంఖ్య వెలిబుచ్చడం ప్రభుత్వానికి మంచిదిగాదు అని మిస్టర్ భాల్ అన్నాడు. కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఇతరదేశాలలోని భారత సైన్యాల ఉపసంహరణ నవంబరు 28 నాటికి జరుగుటకు యేర్పాట్లు చేయబడ్డాయనీ, తలపని తలంపుగా అసాధారణ సంఘటనలు సంభవిస్తే తప్ప యీ తేదీలోగా, సైనికోపసంహరణ జరుగక పోవడానికి తగిన కారణమేమీ కన్పడదని మిస్టర్ భాల్ అన్నాడు.

బ్రిటిషువారు వదలిపెట్టిన అధికారాన్ని దక్షిణవారి పరం జేయడానికేమైనా ఒప్పందం జరిగిందా? ఆ అధికారాన్ని ఇండోనేషియన్లవలె మధ్యేంటట్లు చూడడానికి, భారతప్రభుత్వం ఏమైనా ప్రద్ధతీసుకొంటున్నదా? అని మనుసుబేదార్ అడిగాడు.

తనకు తెలిసినంత వరకు భారత ప్రభుత్వానికి, దక్షిణ అధికారులకు మధ్య అలాంటి ఒప్పద మేమీ జరుగలేదని మిస్టర్ భాల్ అన్నాడు.

ఆచార్య రంగా: సైన్యాలను పంపడానికి బ్రిటిషుప్రభుత్వం నిర్ణయించిందా? లేక భారతప్రభుత్వమే స్వతంత్రించి యీ నిర్ణయానికి వచ్చిందా?

జవాబు: భారత ప్రభుత్వంతో సంప్రదించే, బ్రిటిషుప్రభుత్వం యీ నిర్ణయం చేసింది. మనకు బేరారు ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ, ప్రభుత్వవిధానం నిర్దుష్టంగానే ఉందని అంటే, విదేశాలలోని భారతసైన్యాల ఉపసంహరణ జరగాలని భారతప్రభుత్వం నిశ్చయించిందని మిస్టర్ భాల్ అన్నాడు.

కాని ఈ సమయము, ఇంతవరకు భారతదేశం అన్యదేశాలతో కలిగిఉన్న సంబంధ బాంధవ్యాలకు లోనై ఉంటుందనిగూడా మిస్టర్ భాల్ తెలియజేశాడు.

మనుసుబేదార్: ఈ విషయమై భారత ప్రభుత్వంకు సంపూర్ణస్వాతంత్ర్యం ఉన్నదా? నాకు తెలిసినప్రకారం, అలాంటి స్వాతంత్ర్యం ఏమీలేదు. ఈవిషయాలపై లండనులో జరిగిన అంతిమ నిర్ణయాలకు సంబంధించినంతవరకు, యీ నిర్ణయాలలో భారతదేశానికి ప్రమేయమున్నంతవరకు, ప్రస్తుత రాజ్యాంగ స్థాయి ఎటువంటిదో, తెలపగలరా?

మిస్టర్ భాల్: ఆ రాజ్యాంగ స్థాయి ఎటువంటిదో చెప్పలేను. కాని ఈ అంశములపై భారతప్రభుత్వం ఎటువంటి అభిప్రాయాలను వ్యక్తీకరించినా, అవి, ముప్పాతిక మూడుపాళ్లు బ్రిటిషు ప్రభుత్వానికి అంగీకారయోగ్యంగానే ఉంటాయి.

ఒక ప్రశ్నకు సమాధానంగా, భారత సైన్యాలను విదేశాలకు పంపుటకు గలకారణాలను వివరిస్తూ, ఒక ప్రభుత్వ ప్రకటన మిస్టర్ భాల్ చదివాడు. దివాన్ చమన్‌లాల్, ఈ నిర్ణయం ఎప్పుడు జరిగింది?

జవాబు: ఆగస్టు రెండవ వారములో సర్దార్ మంగళ్‌సింగు ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, ట్రైలింగు నిల్వల విషయమై, ఎప్పుడు ఎక్కడ, సంప్రదింపులు జరపాలి అన్న విషయంపై, బ్రిటిషు ప్రభుత్వంతోను ప్రస్తుతం సమాలోచనలు జరుగుతున్నయని, ఆర్థికశాఖా కార్యదర్శి, కె. జి. అంబేగావోకర్ అన్నాడు.

బ్రెట్టన్‌వుడ్సు ప్రతిపాదనపైన, బడ్జెటుపైన, జరిగిన చర్చలలో సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వం సక్రమంగా తెలిసికొన్నది.

అంతిమ పరిష్కారం కుదరడానికి పూర్వమే, వీటికి సంబంధించి సూచనలు చేయడం వాటిపైన చర్చజరగడం సమంజసంగా లేదని యీ సంప్రదింపులు సక్రమంగా నిర్వహించడానికి అది సంతృప్తికరమైనమార్గం కాదని ప్రభుత్వం భావిస్తోంది.

ఉపప్రశ్నలకు సమాధానమిస్తూ ఆర్థిక శాఖా కార్యదర్శి యీలా అన్నాడు.

"బ్రెట్టన్ వుడ్సుకు సంబంధించిన ప్రతిపాదనపై వుపన్యాసిస్తూ, భారతప్రభుత్వం, బ్రిటిషు ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించిందనీ, తత్ఫలితంగా, బ్రిటిషు ప్రభుత్వం, యీ విషయమై, సంప్రదింపులు జరపడానికి, ఆతురత ప్రకటించిందనీ, నిర్దుష్టంగా ప్రకటించాడు. పీలైనంత త్వరలో, యీ సంప్రదింపులు ప్రారంభమవుతాయి."

సర్దార్ మంగళసింగ్: ఈ సంప్రదింపులు లండనులోగాక ఢిల్లీలోనే జరుగగలవని, మీరు హామీ యివ్వగలరా?

జవాబు: ఈ సూచనలపై ప్రభుత్వం తగినరీతిగా ఆలోచిస్తుంది. సర్దార్ మంగళసింగుప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, యింకా 15 మంది భారతజాతీయ సైనికులు శిక్ష అనుభవిస్తున్నారనీ, మధ్య యిండియా సైనికదళానికి సంబంధించిన 9 మంది శిక్ష అనుభవిస్తున్నారనీ, రక్షణశాఖా కార్యదర్శి తెలియజేశాడు.

ఈ సందర్భంలో భా. జా. సై. ఖైదీలకు సంబంధించిన అనేక ఉపప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ ఖైదీలు ఎప్పుడైతే, సివిల్ జైళ్లలోనికి మార్చబడిరో, ఆనాటి నుండే, వారిబాధ్యత రాష్ట్రీయ ప్రభుత్వాలదని, మిస్టర్ భాల్ అన్నాడు. ఏ ఖైదీయైనా, అమర్యాదగా చూడబడినట్లు ఫిర్యాదువస్తే, ఆ విషయమై ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది.

శ్రీ ప్రకాశ్: ఈ ఖైదీలను దయతో ఢిల్లీకి మార్చగలరా?

మిస్టర్ అహమ్మద్ వేసిన ప్రశ్నలకు సమాధానంగా, రక్షణశాఖా కార్యదర్శి యీలా అన్నాడు.

శాంతికాలంలోని భారత సైన్యాల 1946 అక్టోబరు 1వ తేదీ భారత సైన్యాలకు మధ్యభేదము 6,69000 ప్రభుత్వం ఆమోదించిన కారణంగా శాంతికాలపు భారతసైన్యాల పరిమాణం ప్రస్తుతానికి తాత్కాలికంగానే ఉంటుంది.

సివిలియన్లను మినహాయిస్తే 1946 అక్టోబరు 1వ తేదీనాటికి, యుద్ధబలాలలోని మూడు శాఖలలోని సంఖ్య యీ క్రింది విధంగా ఉన్నది.

కొచ్చాం: ఉద్యోగులు 32,667 ఇతర తరగతులు: 1,023344 సైనికులు: ఉద్యోగులు 3,478 సైనికులు 38175 నాకాదళ: ఉద్యోగులు, వారంటు ఉద్యోగులు, నావికులు, మొదలగువారందరుకలిసి 11,699.

ఈ మూడు సైనిక శాఖలకు యుద్ధానంతర శాఖలలో జీతము, అలవెన్సులు, పెన్షనులు మొదలగునవి నిర్ణయించుటకై ఒక కమిటీని ప్రభుత్వం యిదివరలో నియమించింది. ఈ సందర్భంలో కొన్ని ఉపప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, రక్షణశాఖవారు యీ విషయమై ఒకేఒక నిర్ణయానికి రాలేకుండా ఉన్నారని, కేంద్ర వేతన నిర్ణయ కమిషనర్ సలహాలను వీరు చూడవలసి ఉంటుందని, యీ యిద్దరికి అభిప్రాయాలను సమన్వయం చేయాలని ఆయన అన్నాడు.

శ్రీ ప్రకాశ్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉప్పుపన్ను విషయమై, త్వరలోనే, ఆర్థికశాఖా సభ్యుడు ఒక ప్రకటన చేయదలచాడని సర్ జాన్ ష్రీపై తెలిపాడు.

రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి నర్సాపురంఫిర్కా కాంగ్రెస్‌వాదుల తాఖీదు

నర్సాపురం, నవంబరు 1: పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు ఎన్నికలకు నర్సాపురం ఫిర్కాకాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ తోలేటి వేంకటరాజుగారిని నిర్ణయించవలసిందని ఫిర్కాకాంగ్రెస్‌వారులు దరఖాస్తు పెట్టివున్నారు. రాష్ట్రకాంగ్రెస్ నియమించిన అడ్‌హాక్ కమిటీవారు ఈ ఫిర్కా ప్రతినిధిగా వేరొక ఫిర్కా అభ్యర్థిని నిర్ణయించారు. రాష్ట్రకాంగ్రెస్‌వారు ఈ అక్రమాన్ని సరిదిద్దకపోతే ఈ ఫిర్కా కాంగ్రెస్‌వారులు రాష్ట్ర, జిల్లా, తాలూకా, పట్టణకాంగ్రెస్ సంఘాలలో తమ సభ్యత్వాలకు రాజీనామా లివ్వ నిశ్చయించినారు. ఈ విషయం రాష్ట్రకాంగ్రెస్‌కు తెలియపరచినారు.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 5:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ (సేల్స్ టాక్సుతో సహా) పప్పు మదరాసు ఆఫీసు వెల, 91-0-0 92-0-0. బజారువెల

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనులది.) 1-కి చెక్కరకం స్టాకులేదు. ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" "బజారు" 245-0-0 దొరకలేదు.

టెంకాయనూనె 88 పౌనుగల డబ్బా 89-0-9 ఆముదం మిల్‌డిలెక్సరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషాండి 500 పౌనులగలది 275-0-0 చక్కెర: ఉయ్యూరు "హాస్పెట్" 65-4-6, ప్యాక్టరీ 63-10-10 హాట్సా 63-9-0.

బంగారు- వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1 కి ఎడ్వర్డుబొమ్మ వెల 67-12-0 పెట్లాబంగారు తులం 99-0-0 మూసబంగారు 98-0-0 సీసపు వెండి తులము 100 కి (రెడి) 162-0-0 తులం వెండి 1 కి 1-11-0.

మద్రాసులోహపు మార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1" పౌను 1 కి 0-6-0 $1\frac{1}{4}$" నుండి $1\frac{1}{2}$" 0-5-6 2" నుండి $2\frac{1}{2}$" 0-5-3 3" 0-5-3 4" నుంచి 6" 0-5-0. ఇనుముకొయ్య మరచీలలు షిలింగు 1 కి 0-14-0 నుంచి 1 రూ. పుళోయిల యిత్తడిమూతలు $\frac{1}{2}$" రూ 2-0-0, $\frac{3}{4}$" రూ 2-8-0 నుంచి రూ 3. యం. యస్. ఉక్కుచదరపుపెట్టెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 13-4-0 యం. యస్. అక్సిల్ పెట్టెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 13-4-0 యం. యస్. రౌండురేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 18-4-0 నుండి 19-0-0 గాల్వనైజ్డు రేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ. 18-8-0 నుండి రూ 23-4-0 మలాముతీగెలు 8 జి హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 30-0-0 14 జి. రూ 34-12-0 16 జి. రూ 36-4-0 20 జి. రూ 41-4-0 యం. యస్. గడియమరలు పౌను 1 కి $1\frac{1}{4}$" రూ 1-8-0 5/16. రూ 1-2. 3/8" రూ 1-0-0 $\frac{1}{2}$" 0-10-0 5/8 0-9-0 3/4" నుండి 1" 0-8-0.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, నవంబరు 4:

న్యూయార్కు దూది: నవంబరు 31.74/31.74 డిసంబరు 31 83 / 32.00 జనవరి 31.59/31 59 మార్చి 31.46/31 65 మే 31.13/31.35 జూలై 30 07/30.07 అక్టోబరు 27 09/27.09 డిసంబరు 26.60/26.60 జనవరి 26 35/26 35 మార్చి 26 24/26 24.

	మిడ్లింగ్ హోజరు	32.58
మార్చి	(గరిష్ఠధర)	31.75
	(కనిష్ఠధర)	31.30

మార్చి వాయిదా ధరలు

నేటి	ప్రారంభం వెల	31.65
నేటి	ముగింపు వెల	31 46

కొండరు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా: రు 6360/-లు విలువ గల రోడ్డు పనులు రెండుగ్రూపులుగా సీలువేసిన టెండర్లు ఈ దినవ సంతకముచేసిన వారిచే 12-11-1946 నేది సాయంత్రము 4 గంటల లోపుగా తీసుకొనబడును. టెండరు మనీపల్ ఫారములోనే యుండవలెను. సదరు టెండరు ఒక్కొక్క గ్రూపు పనలకరు 2/-లు మునిసిపల్ ట్రెజరీలో కట్టినబడుగలదు. ఈ టెండరును గురించి యితర వివరములు ఆఫీసు గంటలలో ఆఫీసుకు వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) చిట్టి శ్రీరాములు,

మేనేజరు అండ్ కమిషనర్ ఇన్‌చార్జి,

31-10-46. పాలకొల్లు మునిసిపాలిటీ.

ఏలం నోటీసు

ఫారెస్టుడిపార్టుమెంటు, బస్తరుస్టేటు

బస్తర్ స్టేటులోని భూపాలపట్టణం జమీందార్ మరియిరి జమీందార్ల లోనియు, వివిధరేంజులలోనియు, టేకు కర్రలు, పూలు, డిపార్టుమెంటు ద్వారా పరిచేయించబడిన కలపమున్ను, బస్తర్ స్టేటు లోని కుంట గ్రామములు 22-11-46, 23-11-46 తారీఖులందు పగలు 1 గంటకు ఏలం చేయబడును. ఈవిషయమై వివరములు కావలసియున్నచో క్రిందిఅడ్రసు వారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు,

బస్తర్ స్టేటు, (పోస్టు) జగదల్‌పూర్.

మార్సు ఏజెన్సీలు

26, బేకర్ వీధి,

వేపేరి పోస్టు, మద్రాసు.

కలకత్తాలోని సోలార్ పెయింట్ అండ్ వార్నిషు మాన్యుఫాక్చరింగు కంపెనీ వారితరపున, చెన్నరాజధానికి సోల్ ఏజెంట్లు.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు, నిక్కారు, నిస్తత్తువ, శుక్లస్వప్నము ఈ మూడ్రకము మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును నిర్మాణత్వమును కలిగించుటలో అద్భుతమయినది 2 డబ్బీలు ధాలును.

20 కుంచాల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము

వి. శి. ఏ. అండ్ కంపెని,

ఆయుర్వేదసమాదనం, పెరిదేపి (నెల్లూరుజిల్లా.)

EDUCATIONAL

RAJALAKHAMAGOUDA Law College, Belgaum Re-opens on the 10th Nov. 46 The college is affiliated to the Bombay University. Students that have passed Intermediate Arts, Science or Commerce Examinations of a recognised University are admitted to the 1st LL B Class. The course extends over two years only.

Applications to the college and hostel are received in the office from 1st Nov. 46.

PRINCIPAL,

45, Thalakwadi.

ప్రకటన

ఇండియా మైన్సు & ఇండస్ట్రీస్ లిమిటెడు

కంపెనీ ఖనిజపరిశ్రమలు మొదలు పెట్టబడి సక్రమముగా నడుచుచున్నవి. బెరైటీసు, కొరండం, గ్రాఫైటు, మైకా మొదలగు ఖనిజములు మా వద్ద విరివిగా కొనుకు. నికరమైన సరుకు, సరసమైన ధరలు. వలయువారు వివరములకు దయచేసి వ్రాయుడు.

మేనేజింగు యేజంటు

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

రైలుద్వారా మోటారుకార్లరవాణా

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారి యే రెండుస్టేషనుల మధ్యనున్న బి. ఎన్. రైల్వే మీదయే స్టేషనుకైనను, ప్యాసెంజరుగైళ్ల ద్వారా మోటారుకార్లను బుకింగు చేయుటకు ప్రస్తుతము అమలులోవున్న నిర్బంధములన్నియును 1946 సం॥ నవంబరు 10 వ తేదీ నుండి తొలగింపబడును. మద్రాసురాష్ట్రము వెలుపలి స్టేషనులకు, బుకింగు చేయవలసిన యెడల, మద్రాసులోని ప్రొవిన్షియల్ మోటార్ ట్రాన్సుపోర్టు కంట్రోలరుగారి నుండి అనుమతిపొందుట అవసరము.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,

మద్రాసు, 31-10-46

ఈశ్వరుని

రత్నపురుషలేహ్యం

ఆంధ్రదేశమందు ప్రశస్తికెక్కినది. అన్నిచోట్లదొరకును.

ఈశ్వర ఫార్మసీ - రాజమండ్రి

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

ఆంధ్రప్రభ పత్రిక (మదరాసు) ఇట్లు వ్రాయుచున్నది: గ్రామాలలోని రైతులకు, ఇప్పుడు వారనుసరించే మోటువైద్యము గాక, మరియొక శాస్త్రిక, పశుక వైద్యమవసరమై యున్నది. ఎల్లోపతిలోనూ, ఆయుర్వేదమందు కూడా కాల్పుట మొదలైన విధానములు తప్పని సరియైనవి. హోమోపతి పశువులకు కూడ పనిచేయగలదని, నిరూపించుటచే, ఈ దారుణ పరిహారము తప్పును. నారాయణరావుగారు 10 సం॥రముల అనుభవము మీద ఈ గ్రంథమును రచించుటచే, దీని ఉపయోగమును గూర్చి శంకింప పనిలేదు. ఈ గ్రంథము వెల రు 4-0-0 లు. ద్వితీయ ముద్రణము.

హోమోపతి మెడికల్ హాల్,

కింతాడకోటపాడు పోస్టు, చోడవరం, S O విశాఖపట్నం జిల్లా.

ఆయుర్వేద వైద్యనిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీలకు తరచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని పది సం॥ల అనుభవముచే చెప్పగలగుచున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన గర్భశిశువ్యాధులు నిర్మూలమై, వంధ్యత్వము పోవును. అనేకమంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేదౌషధము.

30 మాత్రల డబ్బీ రు. 2-8-0. ప్యాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేద వైద్యనిలయం,

P. O. ఎలకుర్రు. - కృష్ణా జిల్లా.

అన్ని ముఖ్య పట్టణములలో స్టాకిస్టులు కావలెను.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: ఆర్మీనియన్ వీధి.

పోస్టు బాక్సు నెం. 182, మద్రాసు.

విజయసోపానములమీద నడుచుచున్నది.

విశ్వాసమును రేకెత్తించే అంకెలు

1945	రెవ్యూల్ ఎక్సుపెన్సు రేషియో... ...	7.52
	క్రొత్తవ్యాపారము	67 లక్షలు.
	31-12-45 వరకు జీవిత నిధి (Life Fund)	25.45 లక్షలు.

31-12-1945 తేదివరకు చేయబడిన సొసైటి మూడవ వాల్యుయేషను పట్టి అధికమైన నిలవ కన్పడినది. వాల్యుయేషన్ తేదీనాటికి అమలులోనున్న లాభముతోటి పట్టాలు గలవారందరికి రివర్షనరీ బోనసును యివ్వవలసినదిగా, అక్చుయరీ సిఫారసు చేసియున్నాడు.

ఏజెన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.